సాక్షి 24|7
సంగారెడ్డి
బుధవారం 23-8-2017

కాళేశ్వరం ప్రధాన కాలువ కింద ఆయకట్టు (ఎకరాల్లో)

మండలం హత్నూర	మండలం అందోలు	మండలం కల్హేర్	మండలం నారాయణఖేడ్	మొత్తం
గ్రామాలు 8	గ్రామాలు 10	గ్రామాలు 04	గ్రామాలు 16	38
ఆయకట్టు 11,250	ఆయకట్టు 6,345	ఆయకట్టు 5,218	ఆయకట్టు 12,958	35,772

పరిహారం చెల్లించలేదని బలవన్మరణం

- పురుగు మందు తాగి ఆత్మహత్య
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన రోజే..

వివరాలు 3లో ▶

సాక్షి పాఠకులు



రేపటి సంచికతో
వినాయక వ్రతకల్పం
ప్రత్యేక అనుబంధం
ఉచితంగా అందుకోగలరు.

సింగూరు ప్రాజెక్టు పరిధిలోని 40వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు, అదనంగా 35వేలకు పైగా ఎకరాలకు గోదావరి జలాలు అందించేలా ప్రణాళిక సిద్ధమైంది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను జిల్లాకు తరలించేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ ప్రభావ మధింపు నివేదిక, పర్యావరణ పరిరక్షణ ప్రణాళిక రూపుదిద్దుకుంది. ప్రాజెక్టు ద్వారా పర్యావరణ ప్రభావంపై కాలుష్య నియంత్రణ మండలి బుధవారం నారాయణ ఖేడ్‌లో ప్రజాభిప్రాయసేకరణకు ఏర్పాట్లు పూర్తి చేసింది. -సాక్షి, సంగారెడ్డి


నారాయణఖేడ్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏర్పాట్లు

సర్వత్రా ఉత్కంఠ

- 'కాళేశ్వరం'పై నేడు 'ఖేడ్'లో ప్రజాభిప్రాయ సేకరణ
- ఏర్పాట్లు పూర్తి చేసిన కాలుష్య నియంత్రణ మండలి
- ప్యాకేజీ 19 పరిధిలో 243.38 ఎకరాల భూ సేకరణ
- ప్రధాన కాలువ కింద 38 గ్రామాలు, 35,772 ఎకరాలు


జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాలకు కాళేశ్వరం ప్రాజెక్టులోని 19వ ప్యాకేజీ ద్వారా సాగు, తాగునీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. సిద్దిపేట జిల్లా కొముురవెల్లి మల్లన్నసాగర్ నుంచి జిల్లాలోని సింగూరు జలాశయానికి గోదావరి నీటిని తరలిస్తారు. హత్నూర మండలం సికింద్లాపూర్ నుంచి పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట వరకు 34.25 కిలోమీటర్ల మేర ప్రధాన కాలువ తవ్వుతారు. జిల్లాలోని హత్నూర, అందోలు, కల్హేర్, నారాయణఖేడ్ మండలాల పరిధిలో ప్రధాన కాలువ ద్వారా 35,772 ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ధి చేకూరుతుంది. ప్రధాన కాలువ నిర్మాణానికి 243 ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. హత్నూర మండలంలోని దేవులపల్లి, సికింద్లాపూర్ గ్రామాల్లో 94

మిగతా 2వ పేజీలో ▶

కాలేజీ బస్సు ఆపి దాడి

- విద్యార్థులపై కెమికల్ పౌడర్ చల్లిన యువకులు
- అస్వస్థతకు గురైన ఇద్దరు విద్యార్థినులు

2లో



గీత దాటితే కొరడా!

వచ్చేస్తోంది ఈ-చలాన్

- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఇక అంతే..
- ఆధారాలతో చలాన్ ఇంటికి
- కసరత్తు చేస్తున్న జిల్లా పోలీసు యంత్రాంగం
- త్వరలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు

సంగారెడ్డి క్రైం: అతివేగం.. నిర్లక్ష్యంగా వాహనం నడిపి మరో వాహనదారుడు, పాదచారుల మరణానికి కారణమవుతున్న సంఘటనలకు కళ్లెం వేసేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కసరత్తు చేస్తోంది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల ద్వారా మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కొరడా ఝుళిపించి జైలుకు

- మిగతా 2లో ▶

ప్రభుత్వానికి ప్రతిపాదనలు



జిల్లాలో ఈ చలాన్ విధానాన్ని త్వరలోనే ప్రారంభిస్తాం. అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. హైదరాబాద్ తరహాలో పూర్తిస్థాయిలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఈ చలాన్ విధానాన్ని తీసుకొస్తున్నాం. దీని ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గడానికి కూడా ఆస్కారం ఉంది. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాల్సిన అవసరం ఉంది. – ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సర్వత్రా ఉత్కంఠ



నారాయణఖేడ్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏర్పాట్లు

▶మొదటిపేజీ తరువాయి

కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉంటుందని అంచనా వేశారు. మూడు మండలాల్లోని 25 గ్రామాల పరిధిలో 9,667 కుటుంబాలకు తాగునీరు అందుతుంది. అందోలు, పుల్కల్, హత్నూర మండలాల్లోని 2,826 మంది మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది.

నేడు ప్రజాభిప్రాయ సేకరణ

నీటి తరలింపులో ఎదురయ్యే పర్యావరణ సమస్యలు, ఇతర అంశాలపై హైదరాబాద్‌కు చెందిన పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధన సంస్థ ఎపిట్రి నివేదిక రూపొందించింది. పర్యావరణం ప్రభావ మదింపు నివేదిక (ఆర్‌ఈఐఏ), పర్యావరణ పరిరక్షణ ప్రణాళిక (ఈఎంపీ)ను తయారు చేసింది. ఈ నివేదికల ఆధారంగా ప్రాజెక్టుతో ప్రభావితమయ్యే గ్రామాలు, ప్రాంతాలకు చెందిన వ్యక్తులు, సంస్థల నుంచి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ జరపనుంది. ప్రజాభిప్రాయ సేకరణపై గత నెల 21న కాలుష్య నియంత్రణ మండలి నోటిఫికేషన్ జారీ చేసింది. నారాయణఖేడ్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రాజెక్టుపై సలహాలు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరిస్తారు. ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించి మంత్రి హరీశ్‌రావు మూడు రోజుల క్రితం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ప్రాజెక్టుతో కలిగే ప్రయోజనాలు వివరించా రు. ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మదన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీబీ పాటిల్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రత్యేకతలు

- సింగూరు ప్రాజెక్టు దిగువన 40వేల ఎకరాల స్థిరీకరణతో పాటు, ప్రధాన కాలువ ద్వారా హత్నూర, అందోలు, కల్హేర్, నారాయణఖేడ్ మండలాల పరిధిలోని 38 గ్రామాల పరిధిలోని 35,772 ఎకరాలకు సాగు నీరు అందుతుంది.
- భవిష్యత్తులో మరో 11 మండలాలకు మొదటి కుడి ఉప కాలువ ద్వారా 78వేల ఎకరాలు, రెండో కుడి ఉప కాలువ ద్వారా 39వేల ఎకరాలకు మొత్తంగా 1.17లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది.
- ప్రధాన కాలువ ద్వారా 17 గ్రామాలు, మొదటి కుడి ఉప కాలువ ద్వారా 8 గ్రామాలకు తాగునీరు అందుతుంది.

కాలేజీ బస్సు ఆపి దాడి

- విద్యార్థులపై కెమికల్ పౌడర్ చల్లిన యువకులు
- అస్వస్థతకు గురైన ఇద్దరు విద్యార్థినులు

పుల్కల్/సంగారెడ్డిటౌన్: ఒక ప్రైవేట్ కాలేజీ బస్సును ఆపి బస్సులో ఉన్న విద్యార్థులపై కెమికల్ పౌడర్ చల్లిన సంఘటన మంగళవారం రాత్రి పుల్కల్ మండల పరిధిలోని శివంపేట గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ఈ దాడిలో ఇద్దరు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. పుల్కల్ మండలం వెండికోల్‌కు చెందిన కొంతమంది విద్యార్థులు సంగారెడ్డిలోని నాగార్జున (ఎస్‌వీ) జూనియర్ కళాశాలలో చదువుతున్నారు. ఎప్పటిలాగే మంగళవారం ఉదయం కాలేజీకి వెళ్లిన విద్యార్థులు బస్సులో రాత్రి 7 గంటల సమయంలో తిరిగి వస్తుండగా శివంపేట వద్ద పదిమంది యువకులు బస్సును అడ్డుకొని అందులో ఉన్న విద్యార్థులపై దాడి చేశారు. బస్సు డ్రైవర్ బతిమిలాడిన వినిపించుకోకుండా తమ వెంట తెచ్చుకున్న కెమికల్ పౌడర్ చల్లి పరారయ్యారు. బస్సులో ఉన్న సుగుప్తనాజ్ అనే విద్యార్థినిపై, జోగిపేటకు చెందిన మరో విద్యార్థినిపై పౌడర్ పడడంతో అస్వస్థతకు గురయ్యారు. సుగుప్తనాజ్ ప్రస్తుతం సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. మరో విద్యార్థిని జోగిపేటలోని ఆస్పత్రిలో చేరినట్లు తెలిసింది. రెండు రోజుల క్రితం కాలేజీ బస్సును వెంబడిస్తున్నందున సంగారెడ్డి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శివంపేటకు చెందిన ముగ్గురు యువకులపై కేసు నమోదైందని, ఇది వారే చేసి ఉంటారని విద్యార్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

గుర్తు పడతాం..

బస్సుపై దాడి చేసి కెమికల్ పౌడర్ చల్లిన వారిని గుర్తు పడతామని సంఘటనలో అస్వస్థతకు గురైన సుగుప్తనాజ్ తెలిపింది. తమపై దాడి చేసే సమయంలో సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీశామని, అనుమానితులను తమ ముందుంచితే వారిని గుర్తిస్తామని చెప్పింది.

విచారణ చేస్తాం..

విద్యార్థులపై దాడి చేసి కెమికల్ పౌడర్ చల్లిన వారిని పట్టుకుంటామని ఏఎస్‌ఐ రాములు తెలిపారు. వారు చల్లిన పౌడర్ శ్యాంపిల్‌ను ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో ఉన్న సుగుప్తనాజ్ అస్వస్థతకు గురైంది. మిగితా వారి వివరాలు తెలియరాలేదు.

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్



సమావేశంలో మాట్లాడుతున్న యూసుఫ్

సంగారెడ్డిజోన్: ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కంప్యూటర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్ రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడానికి కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. ధర్నాచౌక్‌ను కాపాడుకోవడానికి ఢిల్లీ వరకు వెళ్లి ధర్నా చేయాల్సిన పరిస్థితిని టీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం కనీసం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో దశలవారీ పోరాటాలకు సిద్ధమన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబుమియా మాట్లాడుతూ.. సమగ్ర చట్టం ఏర్పాటు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటితరంగ కార్మికుల పొట్టకొడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు భీంరావు పాటిల్, ప్రసాద్, సాయిలు, జీతయ్య, రంగారావు, ఆనంద్, సుజాత, వజీర్‌బేగ్ పాల్గొన్నారు.

గీత దాటితే కొరడా!

▶మొదటిపేజీ తరువాయి

పంపుతూ వారిలో జవాబుదారీ తనాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపే పోకిరీలు, అసాంఘిక శక్తుల ఆట కట్టించేందుకు వాహన యాజమానుల వద్ద తనిఖీ సమయంలో తప్పనిసరిగా లైసెన్స్, వాహనానికి సంబంధించిన ఆర్‌సీ బుక్, పొల్యూషన్, ఇన్సూరెన్స్, హెల్మెట్ ఉండేలా నిబంధనలను కఠినతరం చేసింది. తనిఖీ సమయంలో ఏ ఒక్కటి లేకపోయినా ఈ చలాన్ విధానం ద్వారా నేరుగా వాహన యజమాని ఇంటికే తాఖీదులు అందేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఆధారాలతో ఇంటికి..

సిగ్నల్స్ జంప్ చేసినా... త్రిబుల్ రైడింగ్ చేసినా... వాహనం నడిపే సమయంలో సీటు బెల్టు పెట్టకుండా డ్రైవింగ్ చేసినా... ఫొటోతో సహా ఆధారాలతో ఈ చలాన్ వాహనదారుడి ఇంటికి వస్తుంది. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారితో పాటు రామచంద్రపురం నుంచి జహీరాబాద్ జాతీయ రహదారిపై, పటాన్‌చెరు, ఇస్నాపూర్, ఐడీఏ బొల్లారం, జిన్నారం, గుమ్మడిదల, పాశమైలారం, జోగిపేట, నారాయణఖేడ్, సదాశివపేట ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సంగారెడ్డిలోని సున్నిత, అతి సున్నిత ప్రాంతాలను సీసీ కెమెరా నిఘాలోకి తీసుకొచ్చి... జిల్లా కేంద్ర పోలీసు కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. ఈ విధంగా అనుసంధానం చేయడంతో జిల్లాలో ఏ మూలన వాహనదారులు తప్పిదం చేసినా... సులువుగా ఆధారాలతో సహా గుర్తించడానికి అవకాశం ఉంది.

ట్యాబ్స్ అవసరం

జిల్లాలో ఈ-చలాన్ విధానాన్ని ప్రారంభించడానికి జిల్లా పోలీసు యంత్రాంగంతో పాటు ట్రాఫిక్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. సిబ్బందికి ఈ-చలాన్ విధానంపై ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. అవసరమైన సిబ్బంది ఉన్నప్పటికీ మరో పది మంది కావాల్సి ఉంది. కంప్యూటర్ పరిజ్ఞానం అందించడానికి సిబ్బందికి అవసరమైన ట్యాబ్స్‌తో పాటు నెట్ అందుబాటులో ఉండేలా సాంకేతిక పరమైన అంశాలను అధిగమించేందుకు క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్నారు. అత్యాధునిక కెమెరాలతో పాటు సామగ్రిని అందుబాటులోకి తేనున్నారు. వీటికి అవసరమైన సాంకేతిక నిపుణులను నియమించుకోవడానికి ఎస్పీకి ప్రతిపాదనలు పంపినట్లు ట్రాఫిక్ సీఐ సంజీవ్‌కుమార్ 'సాక్షి'తో చెప్పారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చెల్లించాల్సిన మొత్తం

డ్రంక్ అండ్ డ్రైవ్	రూ.2 వేలతో పాటు జైలు శిక్ష
వాహన పత్రాలు లేకపోతే	రూ.2 వేలు
ఇన్సూరెన్స్ లేకపోతే	రూ.1000
మైనర్ వాహనం నడిపితే	రూ.500
పోలీసులకు సహకరించకుంటే	రూ.500
సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే	రూ.500
ప్రమాదకర డ్రైవింగ్‌కు	రూ.500
ఓవర్ స్పీడ్‌తో వాహనం నడిపితే	రూ.400
హెల్మెట్ ధరించకుంటే	రూ.100
సీటు బెల్టు పెట్టుకుంటే	రూ.100
త్రిబుల్ రైడింగ్ చేస్తే	రూ.100

రెండోసారి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు, జరిమానా

'వాల్టా'కు తూట్లు

- జోరుగా అక్రమ కలప రవాణా
- పట్టించుకోని అధికారులు

కొండపాక(గజ్వేల్):

అటవీ, రెవెన్యూ శాఖ అధికారుల అండదండలతో పలువురు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. దీంతో అక్రమ కలప వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. వాల్టా చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే అక్రమార్కుల మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారంటూ బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ పక్క ప్రభుత్వం హరితహారం పేరుతో చెట్లను పెంచే పథకాన్ని అమలు చేస్తుంటే ఇక్కడ మాత్రం చెట్టను నరుకుతూ అక్రమ రవాణా చేస్తున్నారు.



కలపను తరలించేందుకు పొదల మాటున ఉంచిన ట్రాక్టర్



ట్రాక్టర్‌లో అక్రమంగ తరలిస్తున్న కలప

రోజుకు 15 ట్రాక్టర్లు..

కొండపాక మండలంలో దుద్దెడ, బందారం, అంకిరెడ్డిపల్లి, జప్తినాచారం, మర్పడ్గ, సిర్సనగండ్ల, గిరాయిపల్లి, మేదినీపూర్, మంగోల్, మాత్‌పల్లి, లకుడారం గ్రామాలతో పాటు పక్కనే ఉన్న తొగుట మండలంలోని పెద్దమాసాప్‌పల్లి, తుక్కాపూర్, వేములగట్టు, పల్లెపహాడ్, బ్రాహ్మణ బంజేరుపల్లి గ్రామాల్లోనుంచి రోజుకు సుమారు 10 నుంచి 15 ట్రాక్టర్లలో కలప అక్రమ రవాణా జరుగుతోంది. ఈ కలప దుద్దెడ, కుకునూరుపల్లి, తిమ్మారెడ్డిపల్లి, మర్పడ్గ గ్రామాల్లో ఉన్న కట్టెకోత మిషన్లకు (టింబర్ డిపోల) తరలిపోతుంది.

దుద్దెడ కేంద్రంగానే..

మండలంలోని కుకునూరుపల్లి, మర్పడ్గ, తిమ్మారెడ్డిపల్లి, దుద్దెడ గ్రామాల్లో కట్టె కోత మిషన్లున్నాయి. కరీనంగర్ నుంచి సిద్దిపేట మీదుగా హైదరాబాద్‌కు వేళ్లేందుకు మధ్యలో రాజీవ్ రహదారిపై ఉన్న దుద్దెడ అక్రమ కలప రవాణాకు కేంద్రబింధువుగా మారింది. దీంతో దుద్దెడ లోనే సుమారు 10 వరకు కట్టె కోత మిషన్లు పని చేస్తున్నాయి . ఇక్కడి నుంచి హైద్రాబాద్, రామగండం, మంచిర్యాల తదితర పట్టణాలకు కలప వ్యాపారం జరుగుతుంటోంది. వర్షాలు కురిసేందకు మూలాధారమైప ఏళ్ళ కిందటి చెట్లు అక్రమార్కుల పాలు కాకుండా చూడాలంటూ ప్రజలు కోరుతున్నారు.

మధ్య వర్తులతోనే..

కలపను రవాణా చేసుకునేందుకు టింబరు డిపో యజమానులు ఆయా గ్రామాల్లో మధ్యవర్తులకు పదో పరకో ఇచ్చుకుంటూ వ్యాపారాన్ని మరింతగా పెంచుకుంటున్నారు. దీంతో మధ్యవర్తులు పొద్దున లేస్తే సరి రైతుల వద్దకు వెళ్లి అవసరమైతే మత్తులోకి దించుతూ వృక్షాలను బేరం మాడుతున్నారు. వర్షాబావం నేపథ్యంలో పెట్టిన పెట్టుబడులు రాక పొలాల గట్లపై పట్టా భూముల్లో ఏళ్ల కిందటి నుంచి పెంచుకుంటూ వస్తున్న చింత, మామిడి, కానుగ, తుమ్మ, వేప, అల్లనేరడి లాంటి మరి కొన్ని వృక్షాలను అమ్ముకుంటున్నారు. దీంతో పాటు అటవీ ప్రాంతాల్లో, రోడ్ల వెంబడి పెరిగిన మహా వృక్షాలను సైతం వదలకుండా నేల కూలుస్తున్నారు.

నిబంధనులు గాలికి

అటవీ ప్రాంతంలో ఉన్న చెట్లను కూల్చాలంటే అటవీ శాఖ, ప్రభుత్వ స్థలాల్లో చెట్లను నరికేందుకు రెవెన్యూ శాఖల అధికారుల నుంచి అనుమతి తీసుకోవల్సి ఉంటుంది. కానీ ఇవేమి చేయకుండా రోజుకు పదుల సంఖ్యలో అక్రమంగా కలప ట్రాక్టర్లలో రవాణా జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

చర్యలు తప్పవు..

అటవీ శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఉన్న సిబ్బందితో ప్రభుత్వం చేపట్టిన హరితహారం పథకంలో మొక్కలు నాటించడానికే సరిపోతున్నారు. అక్రమ కలప రవాణా జరుగకుండా చర్యలు చేపడాతాం. అక్రమంగా కలపను తరలిస్తే చర్యలు తప్పవు.

– శ్రీధర్‌రావు, జిల్లా ఫారెస్టు అధికారి

గుండె పగిలింది

- క్షతగాత్రుడిగా మారిన కొడుకు
- మనోవేదనతో తండ్రి మరణం



ఆర్థికసాయాన్ని అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్(ఫైల్)

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని మాచాపూర్‌లో మంగళవారం విషాద చాయలు అలుముకున్నాయి. ఇటీవల గ్రామానికి చెందిన జెర్రిపోతుల అజయ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ క్రమంలో అజయ్ తండ్రి ప్రకాశ్(45) కొడుకుపై ఉన్న బెంగతో గుండెపోటుతో మృతి చెందడం ఆ ఇంట తీరని దుఖాన్ని మిగిల్చింది. జెర్రిపోతుల అజయ్(16) ఇబ్రహీంనగర్ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 17న పాఠశాలకు గ్రామానికి చెందిన మరో పది మందితో అజయ్ ఆటోలో వెళ్తున్నాడు. ఆ సమయంలో ఆటో బోల్తాపడి అజయ్‌కు తీవ్ర గాయాలు కావడంతో గాంధీకి తరలించిన విషయం తెలిసిందే. కాగా అజయ్ పరిస్థితి విషమంగా ఉంది. దీంతో తండ్రి ప్రకాశ్ కొడుకు ఆరోగ్యంపై బెంగపెట్టుకున్నాడు. సోమవారం ప్రకాష్‌కు గుండె పోటు రావడంతో గాంధీ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించి నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్సలు అందించే క్రమంలో ప్రకాశ్ మృతి చెందాడు. ప్రకాష్ మృతదేహాన్ని మంగళవారం స్వగ్రామానికి తీసుకురావడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయ. ప్రకాశ్‌కు భార్య బాబాయి, ముగ్గురు కుమారులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

అజయ్ తండ్రి ప్రకాశ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి హరీశ్ రావు రూ. 5 వేలు ఆర్థికసాయాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కుంట వెంకట్‌రెడ్డి ద్వారా అందజేశారు. అలాగే అజయ్ చదువుకుంటున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం రూ. 4 వేలు సాయంగా అందజేశారు. సర్పంచ్ ఏలేటి అరుణ, ఎంపీటీసీ సుంచు జమునతో పాటు నాయకులు రాజిరెడ్డి, ఎల్లయ్య తదితరులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

కోర్టుకు వెళ్లి వస్తానని చెప్పిన వ్యక్తి అదృశ్యం

పటాన్‌చెరు టౌన్: కోర్టుకు వెళ్లి వస్తానని చెప్పిన వ్యక్తి ఆదృశ్యమైన ఘటన అమీన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ లాలు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం అమీన్‌పుర్ మండలం బీరంగూడ క్రిష్ణదేవనగర్ కాలనీకి చెందిన జోగిందర్‌పాల్ సింగ్ ఓ ప్రైవేట్ పరిశ్రమలో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 18వ తేదీన ఎల్‌బీనగర్ కోర్టుకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన జోగిందర్ రాత్రి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద వెతికినా ఎలాంటి సమాచారం తెలియకపోవడంతో మంగళవారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



జోగీందర్ పాల్

ఉరి వేసుకుని గృహిణి ఆత్మహత్య

జిన్నారం(పటాన్‌చెరు): తరచు భర్త మద్యం సేవిస్తున్నాడని మనస్థాపానికి గురైన ఓ గృహిణి ఫ్యాన్‌కు ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బొల్లారంలో జరిగింది. బొల్లారం ఎస్‌ఐ సాయిరాం తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకులం జిల్లా టెక్కిలి మండలం పెద్దశేరి వీధి గ్రామానికి చెందిన పందిరి రవితో అదే గ్రామానికి చెందిన పందిరి తులసి(26)తో గత ఏడున్నరేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. మూడేళ్ల క్రితం బొల్లారం గ్రామానికి వలసవచ్చిన రవి పెయింటర్‌గా పని చేస్తున్నారు. రోజూ రవి మద్యం తాగి ఇంటికి వస్తుండడంతో భార్య తులసితో రోజూ గొడవ జరుగుతుండేది. ఈ నెల 20న ఎక్కువగా మద్యం తాగిన రవి భార్యతో గొడవపడ్డాడు. మనస్తాపం చెందిన తులసి ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.స్థానికుల సమాచారంతో పోలీసులు తులసి బంధువులు శ్రీకాళం నుంచి వచ్చే వరకు మృతదేహాన్ని పటాన్‌చెరులోని ప్రభుత్వాసుపత్రిలో ఉంచారు. మంగళవారం మృతురాలి తల్లి అమ్మన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నామని ఎస్‌ఐ సాయిరాం తెలిపారు. పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు మృతదేహాన్ని అప్పగించారు

పరిహారం చెల్లించలేదని వ్యక్తి ఆత్మహత్య

సంగారెడ్డి రూరల్/క్రైం/టౌన్: ప్రభుత్వం అసైన్డ్ భూమిని తీసుకొని పరిహారం చెల్లించలేదని మనస్తాపంతో సంగారెడ్డిలోని రాంనగర్‌కు చెందిన వెంకటచలపతి రావు(40) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య స్వాతి ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్‌ఐ శివలింగం కేసు నమోదు చేసుకున్నారు. చలపతిరావు తండ్రి రాజ్‌గోపాల్‌రావుతో పాటు మరో 26 మందికి 1972లో ప్రభుత్వం 40 ఎకరాల 7 గుంటల అసైన్డ్ భూమిని కేటాయించింది. అప్పటి నుంచి సాగు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో 2008లో ఆ భూమిని అప్పటి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంది. అప్పటికే తమకు కేటాయించిన ఐదు ఎకరాల భూమిలో రాజగోపాల్‌రావు ఓ గదిని నిర్మించారు. అయితే రాజగోపాల్‌రావుకు ముగ్గురు కుమారులు ఉన్నారు.వారిలో రఘురావు, నాగేష్‌రావు, వెంకటచలపతి రావు ఉన్నారు. అసైన్డ్ భూమిని తిరిగి ప్రభుత్వం తీసుకోవడంతో ఆందోళన చెందిన రఘురావు గత ఏడేళ్ల క్రితం మృతి చెందాడు. ప్రభుత్వం తీసుకున్న అసైన్డ్ భూమిలో స్త్రీ శక్తి జిల్లా కార్యాలయం నిర్మాణం కోసం మంత్రి హరీశ్ రావు 2014 డిసెంబర్‌లో శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి వెంకటచలపతి రావు తన తల్లి శారదతో కలిసి తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ భూమిని ఇప్పించాలని వేడుకుంటూ తిరిగారు. వారం క్రితం స్త్రీ శక్తి భవనం కోసం కేటాయించిన భూమిని రద్దు చేస్తూ అదే స్థలంలోనే జిల్లా పంచాయతీ రిసెర్చ్ సెంటర్‌కు కేటాయించారు. మండల రెవెన్యూ అధికారులు ఐదు రోజుల క్రితం సర్వే నిర్వహించారు. సర్వే విషయాన్ని తెలుసుకున్న ఆయన భూమి తనకు దక్కదన్న ఆందోళనతో ప్రజావాణిలో కలెక్టరేట్‌లో కుటుంబ సభ్యులతో కలిసి తమ సమస్యను కలెక్టర్ మాణిక్య రాజ్ కణ్ణన్‌కు విన్నవించారు.

పురుగుల మందు తాగి కలెక్టరేట్‌కు...

ఎనిమిదేళ్లుగా భూమి కోసం తిరుగుతున్నప్పటికీ అధికారులెవరూ స్పందించడం లేదని అందుకే తాను చనిపోయేందుకు పురుగుల మందు తాగి వచ్చానని సోమవారం కలెక్టరేట్‌లో అధికారులకు, కుటుంబ సభ్యులకు తెలిపాడు. భూమి కోసం కార్యాలయాల చుట్టు తిరిగి తిరిగి అలసిపోయానని ఇక బతుకడం నావల్ల కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఈ విషయాన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. నిజంగానే పురుగుల మందు తాగి ఉండటంతో కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలోనే నోటి నుంచి నురుగులు వస్తుండటంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ రాత్రి చలపతిరావు మృతిచెందాడు.



మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

న్యాయం చేయాలి

వెంకటచలపతిరావు మృతి విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. డీఎస్పీ తిరుపతన్న, ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకున్నారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి రూ. 5 కోట్లు లేదా ఐదెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులకు మూడు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేస్తామని, ఇది వరకే ఈ అంశం ఆర్డీఓ కోర్టు పరిధిలో ఉన్నందున మృతుడి కుటుంబం వైపు న్యాయం ఉంటే న్యాయసాయం అందించేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని హామీ ఇచ్చారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం
29.6°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్యా
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి .

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం –230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ సాధారణం కంటే ఎక్కువగా ఉంది. ఆలయ ముఖ మండపం నుంచి అర్థ మండపం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు(ఒగ్గు ప్రార్థన), 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం, ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట(రుద్రాభిషేకం), మ.12కు మహానివేదన(ద్వార బంధనం), ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం, రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం, రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామి వారి నిత్యకల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన(పవళింపు సేవ).

ఆలయంలో బుధవారం గదుల సమాచారం:
రూ.300 గదులు 69 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 32 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201.
రామకృష్ణారావు, ఆలయ ఈఓ, ఫోన్:94910 00652.
ఎం.పోచయ్య, గదుల విచారణ ఇన్‌చార్జి,
ఫోన్:95537 83488.



మెలకువలతో మేలైన 'శ్రీవరి'

పాడి-పంట Padi-Panta

హవేళిఘణాపూర్ మండల వ్యవసాయాధికారిణి నాగమాధురి

హవేళిఘణాపూర్(మెదక్):

శ్రీవరి సాగులో లేత నారును ఎడంగా నాటడంతో వేళ్లు బాగా పెరుగుతాయని హవేళిఘణాపూర్ మండల వ్యవసాయాధికారిణి నాగమాధురి తెలిపారు. వరిచేలో నీటి నిల్వ ఉండకుండా.. తడిగా మాత్రం ఉండేచ్చు చూసుకొని, రోటావేటర్‌తో కలుపు తీయడం, నేలను కలియబెట్టడంతో భూమికి బాగా గాలి అందడంతో పాటు సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందుతాయన్నారు. ఫలితంగా నేలకు పోషకాలు అంది.. పైరు ఆరోగ్యంగా పెరుగుతుందని ఆమె చెప్పారు. తద్వార తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని, శ్రీవరి సాగులో ఇలాంటి యాజమాన్య పద్ధతులు పాటించాలని నాగమాధురి తెలిపారు.

నారుమడి యాజమాన్యం:
వరినారును 8 నుంచి 12 రోజుల దశలో నాటాలి. రెండు కిలోల విత్తనాన్ని సెంటు భూమిలో చల్లి.. నారు పెంచితే ఎకరాకు సరిపోతుంది. భూమిని మెత్తగా దున్ని, దమ్ము చేసి, ఎత్తుగా తయారు చేయడంతో పాటు చుట్టూ కాల్వ తీయాలి. తడి మట్టి జారిపోకుండా నారుమడి చుట్టూ చెక్కతో లేక బొంగులతో ఊతం ఏర్పాటు చేయాలి. నారుమడి తయారైన తర్వాత చివికిన మెత్తటి పశువుల ఎరువును పొరలా చల్లి, దాని మీద నారుమడిని 24 గంటల పాటు నానబెట్టి, ఆపై మొలకెత్తిన విత్తనాన్ని పలుచగా చల్లాలి.

ప్రధాన పొలం తయారీ:



శ్రీవరి సాగు

ఈ పద్ధతిలో పొలం తడిగా ఉండాలి. నీరు నిల్వ ఉండకూడదు. కాబట్టి, ఎక్కువైన నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలి. పొలాన్ని బాగా చదును చేయాలి. దమ్ము చేసి చదును చేసిన పొలంలో చేతితో లాగే రోలర్ మర్కర్‌తో 25 సెంటిమీటర్ల దూరంలో నిలువుగా, అడ్డంగా గీతలు గీయాలి. నాలుగు గీతలు కలిసిన చోట వరినారు మొక్కలను పైపైన గుచ్చాలి. ఏమాత్రం నీరు నిల్వ ఉన్నా.. బయటకు పోవటానికి వీలుగా ప్రతి రెండు మీటర్లకు ఒక కాల్వ ఏర్పాటు చేయాలి.



నాగమాధురి, హవేళిఘణాపూర్ మండల వ్యవసాయాధికారిణి

తీసుకోవాల్సిన జాగ్రత్తలు:
1. లేతనారు నాటడం
2. దూరదూరంగా నాటడం
3. కలుపు నివారణ
4. నీటి యాజమాన్యం
5. సేంద్రియ ఎరువులు వాడకం

ఈ పద్ధతుల వల్ల ఒక్కో మొక్కకు 50 నుంచి 100కి పైగా పిలకలు వచ్చి.. అన్నీ ఒకేసారి పొట్ట దశకు చేరి పెద్దపెద్ద కంకులు వస్తాయి.

నివారణ చర్యలతో పైరుకు రక్షణ

చేర్యాల(సిద్దిపేట): పైరుకు ఆశించే చీడ పీడలు, తెగుళ్ల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా పైరును రక్షించుకోవచ్చని శాస్త్రవేత్త ఉమారెడ్డి, యూపీఎల్ కంపెనీ రీజియన్ డైరెక్టర్ సమీర్ టండన్ రైతులకు సూచించారు. మంగళవారం స్థానిక కళ్యాణిగార్డెన్‌లో యూపీఎల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పత్తిపంటలో పేనుబంక, పచ్చదోమ, తెల్లదోమను యూపీఎల్ వారి ఉలాలతో నివారించవచ్చన్నారు. ఎకరాకు 80 గ్రాములు వాడి మంచి ఫలితం సాధించవచ్చన్నా రు. పొలంలో వచ్చే తెల్లదోమ నివారణకు సైతం ఉలాలను 80 గ్రాములు వాడితే సరిపోతుం దని చెప్పారు. యూపీఎల్ కం పెనీ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రైతులకు నూతన టెక్నాలజీని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో యూపీఎల్ దక్షిణ భారతదేశ విభాగాధిపతి అశోక్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	138	158

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశిపేట:9705347294
సదాశిపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021



సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో వర్షం నీరు నిలవడంతో రాకపోకలకు రోగులు అవస్థలు పడుతున్నారు. అపరిశుభ్రత వాతావరణం ఏర్పడుతోంది. వైద్యాధికారులు స్పందించి వర్షపు నీరు నిలవకుండా గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకోవాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

నీటి బిల్లుల కోసం నిరీక్షణ

- రూ.8 లక్షలకు పైగా పెండింగ్
- రెండేళ్లు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో సర్పంచ్‌లు,రైతులు

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని సర్పంచ్‌లు, రైతుల నీటి సరఫరా బిల్లుల కోసం నిరీక్షిస్తున్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికి రాకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి ఎద్దడి తీర్చేందుకు అద్దెకు తీసుకొన్న బోర్లు,ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించిన బిల్లుల చెల్లింపులు రెండేళ్లు గడుస్తున్నా నేటికి పెండింగ్ లోనే ఉన్నాయి. గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు సర్పంచ్‌లు తమ స్వంత డబ్బులతో పాటు ఇతర ప్రైవేట్ ఫైనాన్స్ నుండి తెచ్చిమరీ నీటి సమస్యను తీర్చారు.అయితే బిల్లులు విడుదల కాకపోవడంతో ఎదురు చూపులు ఇంకెన్నాళ్లు అని సర్పంచ్‌లు, బోర్లను లీజుకు ఇచ్చిన రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి బిల్లుల జాప్యంతో సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.2015–16 వేసవిలో గ్రామాల్లో నెలకొన్న తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఏర్పడింది. భూగర్భజలాలు అండుగంటి పోవడంతో సర్పంచ్‌లు తమ గ్రామాల్లో మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడమే కాకుండా రైతుల నుండి అందుబాటులో ఉన్న ప్రైవేట్ బోర్లను సైతం అద్దెకు తీసుకున్నారు. ఏదోక విధంగా గ్రామాల్లో వేసవిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీటిని అయితే సరఫరా చేశారు. కానీ రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా నేటికి బిల్లులు అందకపోవడంతో సొంత డబ్బులు చెల్లించిన సర్పంచ్‌లు ఇప్పుడు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.



ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న ప్రజలు(ఫైల్)

సీసీ రోడ్లలోనూ ఇదే పరిస్థితి

2016–17కు సంబంధించి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రభుత్వం గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లను మంజూరు చేసింది. మార్చి 31 లోపు సీసీ రోడ్లు పూర్తవుతునే బిల్లులు విడుదల అవుతాయని అధికారులు చెప్పడంతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కొన్ని చిన్న గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు అప్పులు తెచ్చి మరీ గ్రామంలో సీసీ రోడ్లను వేశారు. రోడ్లు వేసి ఐదు నెలల కావస్తున్నా ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి స్థాయి బిల్లులను విడుదల చేయలేదు.అప్పు తెచ్చిన డబ్బులకు వడ్డీ కూడా కట్టలేక ఇబ్బందులు పడుతున్నామనీ ప్రభుత్వం పెండింగ్ లో గల బిల్లులను వెంటనే మం జూరు చేయాలని పలు గ్రామాల సర్పంచ్‌లు కోరుతున్నారు.

మండల సమావేశంలో సర్పంచ్‌ల గగ్గోలు

శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశాలలోనూ గ్రామ సర్పంచ్‌లు పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఆందోళన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించకుంటే గ్రామాల్లో అభివృద్ధి ఏవిధంగా జరుగుతుందని సర్పంచ్‌లు ప్రశ్నిస్తున్నారు. తమ పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే తాగునీటి,సీసీ రోడ్ల బిల్లులను చెల్లించాలని వారు అధికారులను కోరుతున్నారు.

బిల్లులు విడుదల చేయాలి



2015–16 వేసవిలో గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు గ్రామంలో ట్యాంకర్ ద్వారా మంచినీటిని అందించా.రెండేళ్ళు గడుస్తున్నా బిల్లులు ఇప్పటివరకు లక్షా 15 వేలకు కేవలం 30 వేలు మాత్రమే వచ్చాయనీ అప్పు తెచ్చి మరీ గ్రామస్థుల దాహార్తిని తీర్చేందుకు ట్యాంకర్‌ను ఏర్పాటు చేశా.వడ్డీ కూడా కట్టలేక పోతున్నాం.బిల్లులను వెంటనే మంజూరు చేయాలి.

–రుక్మొద్దీన్,సర్పంచ్, కొండాపూర్

త్వరలోనే విడుదల



2015–16కు సంబంధించిన నీటి సరఫరా,వ్యవసాయ బోరుల నుండి అద్దెకు తీసుకున్న బిల్లులు మండంలో రూ 8 లక్షల 30 వేలు పెండింగ్‌లో వున్న మాట వాస్తవమే.సమస్య కేవలం మన మండలంది కాదనీ రాష్ట్రం అంతటా పెండింగ్‌లో వున్నాయనీ త్వరలో మంజూరు అవుతాయి.

–స్వప్న,ఎంపీడీఓ

పంట వదులుకొని నీరు అందించా

బోరు క్రింద పంట సాగు చేయడాన్ని వదులుకొని మరీ గ్రామ ప్రజల కోసం వ్యవసాయబోరును రెండు నెలల పాటు అద్దెకకు ఇచ్చా,అద్దెకు తీసుకునే సమయంలో బిల్లులు నెల లోపు అందిస్తామనీ చెప్తే సరే అన్నా. రెండు సంవత్సరాలు పూర్తి అయినా బిల్లులు ఇప్పటివరకు రాలే.ఎప్పుడు సర్పంచ్‌ను అడిగినా వస్తాయనీ చెప్తున్నాడు.వ్యవసాయంలో పెట్టుబడికి ఇబ్బందిగా వుంది.త్వరగా బిల్లులు ఇవ్వాలే.

–అబ్దుల్‌ఖాదర్

న్యూస్ బాక్స్

మామిడిపల్లిని సందర్శించిన ట్రైనీ కలెక్టర్



సంగారెడ్డి రూరల్ :కంది మండలం మామిడిపల్లి గ్రామాన్ని ట్రైనీ ఐఏఎస్ జితేష్ వి పాటిల్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణమధు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో పాల్గొని సభ తీరును పరిశీలించారు. అనంతరం గ్రామంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు , పారిశుద్ధ్య నిర్వహణ, మరుగుదొడ్ల నిర్మాణాలు, అమ్మకు అక్షరమాల కార్యక్రమం అమలు అవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వార్డు సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు సన్మానం



సంగారెడ్డి జోన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఎం సత్యనారాయణ, సీనియర్ ఫొటోగ్రాఫర్ హర్ష శివకుమార్లను సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురికి రాష్ట్రస్థాయి అవార్డులు రావడం సంతోషకరమన్నారు.నిత్యం సవాళ్లతో కూడుకున్న వృత్తిలో రాణించడం మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు ప్రభాకర్, సురేందర్‌గౌడ్, శివకుమార్, అప్పా, ఖాసిం, సంతోష్, శ్రీనివాస్, మహేష్, నాగన్న, అజయ్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని తొగర్‌పల్లి పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం ఎంపీపీ విఠల్ యూనిఫారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. సర్పంచ్ ఉమ్మనోల్ల మంజులప్రభాకర్, విద్యాకమిటీ చైర్మన్ మాధవి, ఇన్‌చార్జి విద్యాధికారి భీంసింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతి కమిటీ సమావేశం

కొండాపూర్(సంగారెడ్డి): వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలనీ సీఐ రఘు అన్నారు.మండల కేంద్రమైన కొండాపూర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ బక్రీద్,వినాయక నిమజ్జనాలు ఒకే సమయాల్లో రావడంతో ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలన్నారు.వినాయకులను ప్రతిష్టించే వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీపీ విఠల్, ఎస్ఐ బాలాస్వామి, సర్పంచ్‌లు నర్సిములు,రుక్మొద్దిన్,యువజన సంఘాల నాయకులు,వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లపై గ్రామసభలు

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని మల్కాపూర్, మారేపల్లి గ్రామాల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల దరఖాస్తుల కోసం మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీశైలం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు.

లోకల్ వాయిస్

నిధులు మంజూరు చేయాలి



సంగారెడ్డి రూరల్:ఇర్గిపల్లి నుండి నాగాపూర్ వరకు నల్ల కాలవపై ఉన్న పొలంబాటను మెటల్‌రోడ్డు చేసేందుకు ప్రభుత్వం నిదులు మంజూరు చేయాలి. సీడీసీ నిదులు మంజూరు చేస్తే మెటల్‌రోడ్డు ఏర్పాటు చేయొచ్చు, రోడ్డు ఏర్పడితే రైతులకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉంటుంది.

– రాములు, సర్పంచ్, ఇర్గిపలి

హరిత దళాలను ఏర్పాటుచేయాలి

అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రజత్‌కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

సంగారెడ్డిజోన్: అన్ని జిల్లాల్లో హరిత దళాల ఏర్పాటు, జియో కో ఆర్డినేట్స్ వంద శాతం పూర్తి చేయాలనీ అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. మంగళవారం సచివాలయం నుంచి అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ పి.కె.ఝతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా హరితహారం లక్ష్యాల పురోగతి, హరిత దళాల ఏర్పాటు, జియో కో ఆర్డినేట్స్ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో, హెచ్ఎండీఏ పరిధిలో ఎక్కువ మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు నాటడంలో ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేసినపుడే జిల్లా లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలుగుతామనీ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు కోటి మొక్కలు నాటడం జరిగిందనీ, 9777 మంది సభ్యులతో 868 దళాల గ్రూపులను ఏర్పాటు చేశామనీ జేసీ వాసం వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలిపారు. అదేవిధంగా 35.98 లక్షల జియో కో ఆర్డినేట్ పూర్తి చేసినట్టు జేసీ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ వెంకటేశ్వర్లు, ప్లాంటేషన్ మేనేజర్ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతుగా మేమున్నాం

ఆల్ ఇండియా కిసాన్ సభ అధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

న్యాల్‌కల్(జహీరాబాద్): రైతులు పట్టు వదలకుండా ధైర్యంగా ఉండాలని మీకు ఏలాంటి ఇబ్బందులు వచ్చినా మీకంటే ముందు మేముంటామని ఆల్ ఇండియా కిసాన్ సభ అధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, తెలంగాణ కార్మిక సంఘం ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు వెంకటేశం రైతులకు భరోసా ఇచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గంగ్వార్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిమ్జ్ భూ నిర్వాసితుల సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం మంచిదే కాని సారవంతమైన భూముల్లో ఏర్పాటు చేయడం వలన రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. నిమ్జ్‌లో భూములు కోల్పోయిన వారికి 2013 చట్టం ప్రకారమే పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ చట్టం ప్రకారం మార్కెట్లో ఉన్న రేటుకు మూడింతలు చెల్లించవలసి ఉండగా ఇక్కడ మాత్రం ఎకరాకు రూ.3 నుంచి 5.50లక్షలు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వాలు ఎన్ని జీవోలు తెచ్చినా న్యాయం కోసం కోర్టులకు వెళ్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో భయపడకుండా సంతకాలను ఎక్కడా పెట్టవద్దని వారు రైతులకు సూచించారు. నిమ్జ్ సంబంధించి పంచాయతీల అధికారాలను టీఎస్ఐఐసీకి బదలంచాలని అధికారులు చెప్పడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిమ్జ్‌లో భూములు కోల్పోయిన రైతులకు పరిహారంగా భూమినే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భూ బాధితుల పోరాట కమిటీ అధ్యక్షుడు రాంచెందర్, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, విలాస్‌రెడ్డితో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పంచాయతీలకు అధికారాలు బదలాయించాలి



మనోజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అందోల్ కృష్ణ

సంగారెడ్డిజోన్: గ్రామ పంచాయతీలకు అధికారాలను బదలాయించాలనీ కోరుతూ సర్పంచ్‌ల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అందోల్ కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ మనోజ్‌కుమార్‌కు న్యూఢిల్లీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామ పంచాయతీలకు 29 అధికారాలు బదలాయించాలనీ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయనీ, అధికారాల బదలాయింపుకు వెంటనే చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. 13, 14వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, నీటి బకాయిలు, వేతనాల పేరుతో మళ్లిస్తోందనీ ఆరోపించారు. గ్రామం యూనిట్‌గా తీసుకొని నిధులను ఇవ్వాలనీ గ్రామ పంచాయతీలకు రావాల్సిన సీనరేజ్, స్టాంప్‌డ్యూటీ బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

16 నెలల చార్జీల మొత్తాన్ని అందజేయాలి



జెడ్పీ సీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సంగారెడ్డి జోన్: జిల్లా పరిషత్, మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీలకు రావాల్సిన స్టాంప్ డ్యూటీ, సీనరేజ్ చార్జీలు గత 16 మాసాలుగా అందడం లేదని జెడ్పీ ఫ్లోర్‌లీడర్లు శ్రీకాంత్‌రెడ్డి,ప్రభాకర్ ఆరోపించారు. మంగళవారం జెడ్పీ సీఈఓ రవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 మాసాలుగా రావాల్సిన మొత్తాన్ని ప్రభుత్వం వినియోగించుకొని స్థానిక సంస్థలకు నిధులు రాకుండా ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థలకు వాటాను కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన



సంగారెడ్డిలో మూసివున్న ఎస్‌బీఐ

సంగారెడ్డిజోన్: ప్రభుత్వ రంగంలోని బ్యాంకులను విలీనం చేయడాన్ని నిరసిస్తూ జాతీయ స్థాయిలో మంగళవారం ప్రభుత్వ బ్యాంకులను పూర్తిగా మూసివేసి నిరసన వ్యక్తం చేశారు.అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు నిరసనలో భాగస్వాములయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగంలోని బ్యాంకులను విలీనం చేయడాన్ని నిరసిస్తూ ప్రతీ సంస్థ తమ వ్యక్తిగత గుర్తింపును కాపాడుకోవాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడానికి పాలకులు కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడా కార్పొరేట్ శక్తులు స్థిరాస్తులను క్రిమినల్ కేసులుగా పరిగణించి వారి నుంచి ఎగ్గొటిన రుణాలను రికవరీ చేసేలా కేంద్రప్రభుత్వం చొరవచూపాలనీ డిమాండ్ చేశారు.

సర్వీసు రూల్స్‌పై ఆందోళన వద్దు

మాజీ ఎమ్మెల్సీ, ఏఐటీఓ ఛైర్మన్ మోహన్‌రెడ్డి




సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

జోగిపేట(అందోలు): సర్వీసు రూల్స్‌పై ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రేపోమాపో మనకు అనుకూలంగానే తీర్పు వస్తుందని మాజీ ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా టీచర్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ బి.మోహన్ రెడ్డి అన్నారు. కొంత మంది రాష్ట్రపతి గజిట్‌ను సవాలు చేస్తూ కోర్టులో పిటిషన్ వేస్తే కోర్టు కేవలం స్టాటస్‌కో మాత్రమే ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. మంగళవారం జోగిపేటలోని శ్రీరామా ఫంక్షన్ హాలులో జరిగిన అందోలు పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమావేశానికి ఏ.మాణయ్య అధ్యక్షత వహించగా, కృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. 1998వ సంవత్సరంలోనే ఏకీకృత సర్వీసు రూల్స్‌కు సంబంధించి 505, 539 జీఓలను తీసుకువచ్చింది పీఆర్‌టీయూనే అన్నారు. త్వరలో 50వేల మంది ఉపాధ్యాయులతో హైదరాబాద్ లేదా ఏదైనా జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయులతో ఏకీకృత సర్వీసు రూల్స్ విజయోత్సవ సభను నిర్వహిస్తామని మోహన్ రెడ్డి ప్రకటించారు. ఆ సభలో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటిని సీఎం కేసీఆర్ ద్వారా పరిష్కరించుకుందామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయుల జేఏసీ కీలకపాత్ర పోషించిందన్నారు. పీఆర్‌టీయూ పత్రికా సంపాదకుడు సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం పీఆర్‌టీయూనే అన్నారు.

ఘనంగా సన్మానం

పీఆర్‌టీయూ సభ్యులుగా ఉండి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు రాధాకృష్ణాగౌడ్, సదాశివ గౌడ్, గోపాల్, దామోదర్ లను మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, సంపాదకులు సత్యనారాయణ, పీఆర్‌టీయూ అధ్యక్షులు మాణయ్య, కార్యదర్శి నరోత్తం శాలువా,పూలదండలతో సత్కరించారు. సమావేశంలో జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింలు, రాజ్‌కుమార్ పాటిల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుండు లక్ష్మన్, టీ.మధుసూదన్, జిల్లా నాయకులు విశ్వనాథం, సంగాగౌడ్, సుభాష్ రెడ్డి, అందోలు మండల ప్రధాన కార్యదర్శి నరోత్తం, జీ. అనిల్‌కుమార్, సుభాష్, ఎం.శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



భారీ ప్రమాదాలు
తీవ్ర గాయాలు
ఇతర ప్రమాదాలు
మరణాలు

సంఖ్యలకు ఇచ్చిన రంగుల ఆధారంగా..

గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్‌ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రమాదాల సింగరేణి!

- ★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
- ★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
- ★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
- ★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
- ★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
- ★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు




మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటి న్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్టీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుండగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

- ❐ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
- ❐ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రైపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
- ❐ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
- ❐ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
- ❐ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
- ❐ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
- ❐ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
- ❐ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.



కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాం సాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్ధసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్తయింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..

చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీకరణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుండడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీగా పేరుకుపోయిన మట్టి..

కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

ప్రాజెక్ట్ రిపోర్టు

- ప్రాజెక్టు : నిజాంసాగర్
- సమయం : 1923 -1931
- నిర్మాణం : మంజీర నది
- వ్యయం : రూ. 3.15 కోట్లు
- నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ.
- 1975లో నిల్వ : 11.89 టీఎంసీలు
- 1978లో నిల్వ : 1,405 అ.
- ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు
- ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు
- డిస్ట్రిబ్యూటరీలు : 84

"ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. 1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.

సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధికారులు తేల్చలేకపోతున్నారు.

4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్ఆర్ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎంసీలకు చేరింది.



"నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.

సంవత్సరం	నీటిమట్టం	వదిలిన నీళ్లు (టీఎంసీల్లో)
2008-09	17.8	13.6
2009-10	1.6	-
2010-11	17.8	12.8
2011-12	16.7	8.2
2012-13	4.0	-
2013-14	15	-
2014-15	3.8	-
2015-16	0.4	-
2016-17	17.8	33.07
2017-18	1.3	-

పర్యావరణ మిత్రుడు..

ఈ బధిరుడు

మట్టి విగ్రహాల తయారీలో యువకుడు



ఐదేళ్లుగా మెదక్‌లో ప్రతిమల రూపకల్పన రసాయన రంగులతో తయారుచేస్తున్న విగ్రహాల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అటు ప్రభుత్వం.. ఇటు అధికారులు పదేపదే చెబుతున్నా ఎక్కడా ఆచరణలో కనిపించడం లేదు. కానీ, మెదక్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ బధిరుడు ఐదేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలు తయారుచేస్తూ పర్యావరణ పరిరక్షణలో తన వంతు పాత్ర పోషిస్తున్నాడు.

మెదక్‌జోన్:

మెదక్ పట్టణానికి చెందిన చింతకింది బాలయ్య, సత్తమ్మ దంపతుల మూడో సంతానం శ్రీకాంత్.. పుట్టకతోనే మూగ, చెవిటి. కష్టం పడి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివాడు. పైచదువులు చదవాలని ఆసక్తి ఉన్నప్పటికీ స్థానికంగా బధిరులకు ప్రత్యేక కళాశాల లేకపోవడంతో చదువుకు స్వస్తి పలికాడు. ఇదిలా ఉండగా, శ్రీకాంత్‌కు చిన్నప్పటి నుంచి బొమ్మలు గీయటంతో పాటు మట్టితో బొమ్మలను తయారు చేయటం ఇష్టం. అతని అభిరుచిని గుర్తించిన కుటుంబ సభ్యులు మట్టి వినాయక విగ్రహాలను తయారీలో నేర్చుకోవాలని ప్రోత్సహించారు. దీంతో ఐదు సంవత్సరాలుగా స్వయంగా చెరువు నుంచి మట్టి తీసుకొచ్చి.. వివిధ రూపాల్లో వినాయక విగ్రహాలు తయారుచేస్తున్నాడు. పట్టణానికి చెందిన అనేక మంది శ్రీకాంత్ తయారుచేస్తున్న విగ్రహాలు కొనుగోలు చేస్తున్నారు.



శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి(ఫైల్)

మెదక్ మున్సిపల్ కార్యాలయంలో మూడేళ్లుగా శ్రీకాంత్ చేసే మట్టివిగ్రహాన్ని పెట్టి 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు చేస్తున్నారు సిబ్బంది. మట్టి విగ్రహాలు తయారు చేసి పర్యావరణాన్ని కాపాడుతున్న శ్రీకాంత్‌ను స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి గత ఏడాది ఘనంగా సన్మానించారు.

అందుబాటు ధరలు

శ్రీకాంత్ తయారు చేసే విగ్రహాలు అందుబాటులో ఉంటున్నాయి. ఒక్కో విగ్రహం కేవలం రూ.300 నుంచి రూ. 500 వరకు ఉంటున్నాయి. ఇదిలా ఉండగా, మెదక్ జిల్లాలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే సంఖ్య ఏటా పెరిగిపోతోంది. జిల్లా వ్యాప్తంగా సుమారు 3 వేల విగ్రహాలు ప్రతిష్ఠిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నారు. ఇందులో ఒక్క మెదక్ జిల్లాకేంద్రంలోనే దాదాపు 1000 విగ్రహాలు ప్రతిష్ఠిస్తున్నారు. అంతేకాకుండా దసరా ఉత్సవాల్లో భాగంగా అనేక దుర్గామాత విగ్రహాలు కొలువుదీరుతున్నారు. ఈక్రమంలో నిమజ్జనాల వల్ల నీటి వనరులు కాలుష్యమవుతున్నాయి. హానికర రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారీస్ వల్ల నీటిలో ఉండే జీవరాశుల ఉనికి ప్రశ్నార్థకమవుతోంది. ఈ సంవత్సరం జిల్లాలోని అనేక చెరువుల్లో చేపలు మృత్యువాత పడటానికి నీటి కాలుష్యమనే అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే.



మున్సిపల్ ఆఫీస్‌లో శ్రీకాంత్ చేసిన విగ్రహం



శ్రీకాంత్ తయారు చేసిన వినాయక విగ్రహాలు

క్లేరింత..

జై బోలో మట్టి గణపతికి...

రసాయన రంగులు లేవు.. అదనపు హంగులు కనిపించవు.. అయినా, మట్టి వినాయక విగ్రహాలు కొనుగోలు చేసేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. పర్యావరణ పరిరక్షణకు మన వంతుగా పాటుపడదామంటూ పిలుపునిస్తున్నారు.



ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌కు దీటుగా ‘మట్టి’

హుస్నాబాద్: ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ లాంటి రసాయనాలతో తయారు చేస్తున్న గణపతి విగ్రహాలకు దీటుగా కుమ్మరులు మట్టితో సరికొత్త రూపాల్లో గణేశ్ విగ్రహాలు తయారు చేస్తున్నారు. ఏటా వినాయక చవితి పండుగకు రెండు నెలల ముందు నుంచే ఆయన మట్టి వినాయక విగ్రహాల తయారీలో నిమగ్నమవుతున్నారు. రెండు, మూడు ఏళ్లుగా మట్టి విగ్రహాలకు ఆదరణ పెరగడంతో కుమ్మరులు మరింత నాణ్యతతో ఆకర్షణీయమైన విగ్రహాలు తయారుచేస్తున్నారు.

నాలుగేళ్లుగా రూపకల్పన

హుస్నాబాద్ పట్టణం శివాజీనగర్‌కు చెందిన రమణాచారి నాలుగేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారు. ఆయన ప్రైవేట్ పాఠశాలలో ఆర్ట్ టీచర్‌గా పని చేస్తూ.. కుల వృత్తిని కొనసాగిస్తున్నారు. మూడేళ్ల క్రితం రంపపు పొట్టుతో వినాయక విగ్రహాలు తయారుచేసి అబ్బురపరిచారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న విస్తృత ప్రచారాలకు ఆకర్షితుడై.. మట్టి విగ్రహాలకు ప్రాణం పోస్తున్నారు. తొలిసారి చిన్న సైజ్‌లో మట్టి గణపతులు రూపొందించి.. ప్రస్తుతం ఒక అడుగు నుంచి పది అడుగుల వరకు సరికొత్త రూపాల్లో ప్రతిమలను తయారుచేస్తున్నారు.



మట్టి వినాయకులకు మెరుగులు దిద్దుతున్న రమణ

తయారీ విధానం

అత్యంత భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు భక్తులు ఆరాధించే విగ్రహాలు పటిష్టంగా ఉండేలా రమణ రూపొందిస్తున్నారు. హుస్నాబాద్ పరిసర ప్రాంతాల నుంచి నల్ల, రేగడి మట్టిని ట్రాక్టర్ల ద్వారా తీసుకొచ్చి ఎండబెట్టి పొడి చేస్తారు. అనంతరం జల్లెడతో ఇసుకను వేరుచేసి.. తర్వాత నీటిలో నానబెట్టి జల్లెడతో మట్టిని వడబోస్తారు. మట్టిని కుప్పగా పోసి.. ఎక్కువ శాతం రంపపు పొట్టు, వరి గడ్డి, కొబ్బరి పీచు కలుపుతారు. ఒక్కో విగ్రహాన్ని ఇద్దరు, ముగ్గురు కలిసి తయారు చేస్తారు. వారం నుంచి 15 రోజుల వరకు ఆరబెట్టి, విగ్రహాలు గట్టిపడిన తర్వాత రంగులు వేసి సిద్ధం చేస్తారు.

విభిన్న రూపాలు

నాగుపాము తలపై గణేశుడు, శివ లింగంపై పూలు చల్లుతున్న వినాయకుడు, మహారాజ రూపం, శంఖు, త్రిశూలం పట్టుకున్న విగ్రహాలు, హంస వాహనంపై లంబోదరుడు, శివపార్వతులతో ఉన్న గణపతితో పాటు హరిత హారం, వాటర్ సేవ్ రూపాలు, బాహుబలి సినిమాలో భుజంపై శివ లింగం ఎత్తుకున్న ఆకృతిలో పలు రూపాలు తయారు చేయడంతో రమణ సిద్ధహస్తుడు.



ప్రభుత్వం ప్రోత్సహించాలి



కులవృత్తి కార్పెంటరింగ్ అయినా.. చిన్నప్పటి నుంచి ఆర్ట్‌పై ఇష్టం ఉండేది. వివిధ రకాల చిత్రాలు వేస్తూనే.. మట్టి వినాయక విగ్రహాలు తయారుచేస్తున్నా. మొదట రంపపు పొట్టుతో తయారు చేశా. చాలా మంది బాగుందని చెప్పారు. అనంతరం వివిధ రూపాల్లో మట్టి విగ్రహాలు తయారుచేస్తున్నా. మేము తయారు చేసే మట్టి విగ్రహాలకు ప్రభుత్వం రాయితీ కల్పించి, ప్రోత్సహించాలి. **– రమణ, హుస్నాబాద్**



వీరప్ప తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమ

వీరప్పా.. నీ గణపతులే వేరప్ప..!

హోటల్‌లో పనిచేస్తూ విగ్రహాల రూపకల్పన

కల్హేర్(నారాయణఖేడ్): వినాయక చవితి వచ్చిందంటే అవుసుల వీరప్ప.. వారం రోజుల ముందు నుంచే మట్టి గణపతులు తయారు చేయడంలో బిజీగా ఉంటారు. ఆయన తయారుచేసే విగ్రహాలు కొనుగోలు చేసేందుకు భక్తులు క్యూ కడతారు. కల్హేర్‌కు చెందిన వీరప్ప మట్టితో గణపతి ప్రతిమలు రూపొందిస్తూ.. పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతుగా పాటుపడుతున్నారు. తల్లిదండ్రులు అవుసుల చంద్రప్ప, రత్నమ్మకు వీరప్ప ఏకైక సంతానం. హోటల్‌లో కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తండ్రి చంద్రప్ప మట్టి గణపతి విగ్రహాలు తయారుచేసేవారు. ఆయన 30 ఏళ్ల క్రితం మరణించడంతో అప్పటి నుంచి వీరప్ప.. విగ్రహాలు తయారుచేస్తున్నారు. పండుగల సమయంలో కూలి పనులు వదిలి.. విగ్రహాలు తయారుచేస్తుంటారు. గ్రామ శివారులోని ద్యావల చెరువు నుంచి నల్లమట్టి తీసుకొచ్చి ప్రతిమలు రూపొందిస్తుంటారు. ఆదాయం ఎక్కువగా రాకున్నా కులవృత్తిని కొనసాగించడం తనకు సంతోషంగా ఉందని వీరప్ప.. ‘సాక్షి’తో తెలిపారు.



కల్హేర్: మట్టి వినాయక ప్రతిమలు తయారు చేస్తున్న వీరప్ప

చిట్టి చేతుల్లో లంబోదరుడి రూపం

మట్టి ప్రతిమలు తయారుచేస్తున్న బద్దిపగడ జేపీ తండా విద్యార్థులు

నంగునూరు(సిద్దిపేట): బద్దిపడగ మధిర జేపీ తండాకు చెందిన ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సంగు రామకృష్ణ సూచనల మేరకు విద్యార్థులు ఐదేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారు. ఏటా వినాయక చవితికి ఐదు రోజుల ముందుగా చెరువు నుంచి బంక మట్టి తీసుకొచ్చి విగ్రహాలు తయారుచేస్తున్నారు. ఈ సంవత్సరం విద్యార్థులు మాలోతు శ్రీజ, బానోతు అరుణ, బుక్య ఐశ్వర్య, బుక్య హారిక మంగళవారం మూషిక వాహనుడి విగ్రహాన్ని తయారు చేసి పాఠశాల ముందు ప్రతిష్ఠించారు. మట్టి ప్రతిమల వల్ల కలిగే లాభాలతో పాటు రంగురంగుల విగ్రహాల వల్ల పర్యావరణానికి కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



వినాయకునికి పూజలు చేస్తున్న విద్యార్థులు,

చిన్నారులను స్ఫూర్తిగా తీసుకుందాం



పాఠశాలలో ప్రతి సంవత్సరం మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటుచేస్తున్నాం. ఇందుకోసం విద్యార్థులు చాలా కష్టపడుతున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని గ్రామస్తులు కూడా మట్టి ప్రతిమలు వినియోగిస్తే.. పర్యావరణానికి మేలు చేకూరుతుంది.
– రామకృష్ణ హెచ్‌ఎం

వర్గల్ నవోదయలో ముగిసిన బాల్‌గేమ్స్ పోటీలు
సత్తా చాటిన నవోదయన్స్
రాష్ట్రస్థాయికి పలువురు ఎంపిక



నవోదయం

వర్గల్(గజ్వేల్):

చదువుతో పాటు ఆటపాటల్లోనూ సత్తా చాటుతామని నవోదయ విద్యార్థులు మరోసారి నిరూపించారు. రెండు రోజులుగా మెదక్ జిల్లా వర్గల్ నవోదయ వేదికగా కొనసాగిన బాల్‌గేమ్స్‌లో వారంతా అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.



సల్మాన్ (బ్యాడ్మింటన్ ప్లేయర్)

బ్యాడ్మింటన్‌లో ‘సల్మాన్’ సవాల్



నిజామాబాద్ నవోదయకు చెందిన 11వ తరగతి విద్యార్థి మహ్మద్ సల్మాన్ అహ్మద్ సొంత గ్రామం మెదక్ జిల్లాలోని నారాయణఖేడ్. తండ్రి ఇక్బాల్ వస్త్ర వ్యాపారి. ఎనిమిదో తరగతిలో తొలిసారి అండర్–14 విభాగం నుంచి 2014–15 క్లస్టర్ మీట్‌కు బ్యాడ్మింటన్ క్రీడాకారుడిగా ఎంపికయ్యాడు. ఉత్తరప్రదేశ్ మహారాజ్‌గంజ్‌లో నిర్వహించిన నేషనల్ మీట్, జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ టోర్నీలో సైతం జయకేతనం ఎగరేశాడు. 2015–16లో అండర్–17 విభాగం నుంచి వరుసగా రెండోసారి జాతీయ, ఎస్‌జీఎఫ్‌ఐ టోర్నీలో విజేతగా నిలిచాడు. 2016–17లో అండర్–19 విభాగం నుంచి జాతీయ స్థాయి విజేతగా నిలిచాడు. ఈక్రమంలో వర్గల్ మీట్‌లో సత్తాచాటి రాష్ట్ర జట్టు తరపున పేరు ఖరారు చేసుకున్నాడు.

గోల్‌మేకర్‌గా ‘ప్రీతి’ టాప్

వర్గల్ నవోదయ పదో తరగతి విద్యార్థిని కాంబ్లి ప్రీతి.. సొంత గ్రామం జహీరాబాద్. తండ్రి ప్రతాప్ ఆర్టీసీ డ్రైవర్. తల్లి అనిత టీచర్. స్థానిక నవోదయలో పీడీ హేమలత కోచింగ్‌లో హ్యాండ్ బాల్ క్రీడాకారిణిగా రాటుతేలింది. క్లస్టర్, రీజినల్ టోర్నీల్లో సునాయాస విజయాలతో సత్తాచాటిన ప్రీతి.. 2014–15, 2015–16లో రెండుసార్లు జాతీయ స్థాయిలో విజేతగా నిలిచింది. 2014–15లో ఎస్‌జీఎఫ్‌ఐలో గోల్‌మేకర్‌గా సత్తాచాటింది. 2016–17లో అరుణాచల్‌ప్రదేశ్‌లోని మనాలీకు అడ్వంచర్ టూర్‌కు వెల్లిన ప్రీతి.. వర్గల్ బాల్‌గేమ్స్ మీట్‌లో సత్తాచాటి రీజినల్స్‌కు ఎంపికైంది.



గురితప్పని ‘అర్జునుడు’

ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్–కాగజ్‌నగర్ నవోదయకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి మాడావి అర్జున్ బాస్కెట్‌బాల్‌లో సత్తా చాటుతున్నాడు. సొంత గ్రామం ఉట్నూరు మండలం సాలెవాడ–బీలో పల్లెటూరు. తండ్రి శ్యాంరావు ఆటో డ్రైవర్. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన అర్జున్ నవోదయలో వచ్చిన ప్రతి అవకాశం అందిపుచ్చుకుని బాస్కెట్‌బాల్ క్రీడాకారుడిగా ఎదిగాడు. నవోదయ గేమ్స్‌లో అండర్–14 విభాగం నుంచి 2016–17లో జాతీయ స్థాయిలో విజేతగా నిలిచాడు. ప్రస్తుతం వర్గల్ మీట్‌లో చక్కని ప్రతిభతో అండర్–17 విభాగం నుంచి రీజినల్స్‌కు ఎంపికయ్యాడు.



వాలీబాల్‌లో ‘హర్షిణి’

వరంగల్ నవోదయ తొమ్మిదో తరగతి విద్యార్థిని భూక్యా హర్షిణి వాలీబాల్‌లో రాణిస్తోంది. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి సొంత గ్రామం. తండ్రి వీరన్న ఉపాధ్యాయుడు. అండర్–14 విభాగం నుంచి వాలీబాల్ క్రీడాకారిణిగా ప్రతిభ చాటిన హర్షిణి.. 2016–17లో జాతీయ స్థాయిలో మెరిసింది. వర్గల్ మీట్‌లో చక్కని ప్రదర్శనతో రీజినల్ టోర్నీ జట్టుకు ఎంపికైంది.



హ్యాండ్‌బాల్‌లో ‘ప్రతాప’ం

వర్గల్ నవోదయ పన్నెండో తరగతి విద్యార్థి మెరావత్ ప్రతాప్.. హ్యాండ్‌బాల్ క్రీడాకారుడిగా విద్యాలయానికే వన్నెలద్దుతున్నాడు. జహీరాబాద్ సొంత గ్రామం. తండ్రి శంకర్ సామాన్య రైతు. పేద కుటుంబం నుంచి వచ్చిన ప్రతాప్ హ్యాండ్‌బాల్ క్రీడాకారుడిగా నిలదొక్కుకున్నాడు. గోల్ సాధించడంలో దిట్టగా పేరు సాధించాడు. 2016–17లో జాతీయ స్థాయిలో విజేతగా నిలిచి అబ్బురపరచాడు. వర్గల్ మీట్‌లో అండర్–19 విభాగం నుంచి రీజినల్స్‌లో జట్టుకు ఎంపికయ్యాడు.



వర్గల్ నుంచి 54 మంది ఎంపిక



రీజినల్ మీట్‌కు ఎంపికైన వర్గల్ నవోదయ బాలికలతో అధికారులు

వర్గల్(గజ్వేల్): రీజినల్ పోటీల్లో తలపడే రాష్ట్ర జట్టులో వర్గల్ నవోదయ విద్యార్థులు.. బాలుర వాలీబాల్ జట్టులో నలుగురు, బాస్కెట్‌బాల్‌లో 10 మంది, ఫుట్‌బాల్‌లో ఏడుగురు, హ్యాండ్‌బాల్‌లో 11 మంది, బాలికల వాలీబాల్ జట్టులో ఒకరు, బాస్కెట్ బాల్‌లో ఎనిమిది మంది, హ్యాండ్ బాల్‌లో 13 మంది ఎంపికయ్యారు.



వర్గల్ నవోదయ నుంచి ఎంపికైన బాలురు

వినాయక చవితి ఉత్సవాలకు
సర్వం సిద్ధం

- మండపాలు సిద్ధం చేస్తున్న ఉత్సవ కమిటీలు
- పట్టణంలో మొదలైన ఆధ్యాత్మిక సందడి

మెదక్ మున్సిపాలిటీ: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు మెదక్ పట్టణం ముస్తాబవుతోంది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను తీసుకొచ్చి మెదక్ పట్టణంలో పలు చోట్ల పెట్టి విక్రయిస్తున్నారు. మెదక్ పట్టణంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు, ఉత్సవ కమిటీలు విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. ఉత్సవాలు రెండు రోజులే ఉండటంతో పట్టణంలోని అన్ని వార్డుల్లో ఉత్సవ కమిటీలు జోరుగా మండపాలను ముస్తాబు చేస్తున్నారు. అలాగే పట్టణంలోని అన్ని జనరల్‌స్టోర్లలో పండగకు సంబంధించిన సామాగ్రిని పెద్ద ఎత్తున విక్రయిస్తున్నారు. పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల ఉత్సవ కమిటీలు జోరుగా విక్రయాలు చేస్తుండటంతో పట్టణమంతా అప్పుడే పండగ సందడి మొదలైంది. పట్టణంలోని జేఎన్‌రోడ్డు, చిల్డ్రన్స్‌పార్కు, వేణుగోపాల స్వామి ఆలయం, పెద్దబజార్, కోలిగడ్డ హనుమాన్‌ఆలయం ప్రాంతాల్లోని ఉత్సవ కమిటీలు భారీ విగ్రహాల ఏర్పాటుకు మండపాలను సిద్ధం చేస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాలను పట్టణంలో భారీ ఎత్తున నిర్వహించనున్నారు. పట్టణంలో సుమారు 150పైగా వినాయక మండపాలు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే ఉత్సవ కమిటీలన్ని మండపాలను సిద్ధం చేసుకున్నాయి.

మండపాల్లో కొలువు దీరేందుకు సిద్ధంగా ఉన్న వినాయకుడు



మరికొన్ని భారీ మండపాలు ఇంకా ముస్తాబవుతున్నాయి. విభిన్న రూపాల్లో ఉన్న విగ్రహాలను కొనుగోలు చేసేందుకు నిర్వాహకులు ఉత్సాహం చూపుతున్నారు. హైదరాబాద్‌తోపాటు దూర ప్రాంతాల నుంచి భారీ విగ్రహాలను తీసుకొచ్చి మండపాల్లో ప్రతిష్ఠించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈసారి మెదక్ పట్టణంలో వినాయక విగ్రహాల అమ్మకానికి దుకాణాలు అధికంగానే వెలిశాయి. దీంతో వీధులు, మార్కెట్‌లలో మరింత సందడి నెలకొంది.



ముస్తాబవుతున్న వినాయక మండపం

నిరుపేద విశ్వబ్రాహ్మణులకు ఆర్థికసాయం



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రామాయంపేట (మెదక్): కులవృత్తికి సరైన ఆదరణలేక విశ్వబ్రాహ్మణులు అర్ధాకలితో దుర్భర జీవితం గడుపుతున్నారని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ మైలవరం మెదక్ రాములు ఆచారి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్వర్ణకార సంఘం భవనంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తాము గతంలో విశ్వబ్రాహ్మణుల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లగా విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించారని గుర్తుచేశారు. సంఘంలో పేదలను గుర్తించి వారికి ఆర్థిక సహాయం కోసం ప్రతిపాదిస్తున్నామని, ఈ మేరకు నిరుపేదస్థితిలో ఉన్న కంచరి బాలకృష్ణ ఆర్థిక సహాయం కోసం విజ్ఞప్తి చేయగా త్వరలో అందజేయనున్నట్టు రాములు ఆచారి ప్రకటించారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు ధర్మాచారి, వడ్ల వెంకటనర్సింలు, ప్రధాన కార్యదర్శి కమ్మరి అంజయ్యచారి. సహాయ కార్యదర్శి పూన రవీందర్, కోశాధికారి కమ్మరి చంద్రమౌళి, స్వర్ణకార సంఘం గౌరవాధ్యక్షుడు సురేందర్‌ఆచారి, ఇతర ప్రతినిధులు భాస్కర్, నర్సింహాచారి, నముండ్ల శ్రీనివాస్, ముకుందం, రామకృష్ణ, రమేశ్‌చారి, శ్రీకాంత్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

పోలీసులు నచ్చజెప్పడంతో ధర్నా విరమణ

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రమైన చిలప్‌చెడ్ పరిధికి చెందిన శీలాంపల్లి గేటు వద్ద విద్యార్థులు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ జోగిపేట, నర్సాపూర్ రహదారిపై ధర్నా చేపట్టారు. మంగళవారం జరిగిన ధర్నా కార్యక్రమంతో సుమారు గంటకు పైగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విద్యార్థులు తమకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. తాము సోమక్కపేట్ నుండి శీలంపల్లి గేటుకు రావడానికి, తిరిగి వెళ్లడానికి సుమారు 8 కిమీ నడవాల్సి ఉంటుందన్నారు. దాంతో కాలేజీ రాకపోకలకు ఆలస్యమై చదువుకునేందుకు సమయం దొరకడం లేదన్నారు. సంవత్సరం క్రితం జోగిపేట–కౌడిపల్లి బస్సు సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం దాన్ని నిలిపివేశారన్నారు. జోగిపేట– నర్సాపూర్ రూట్లో వచ్చే బస్సులు కూడా సమయానికి రావడం లేదన్నారు. చిలప్‌చెడ్ మండలంగా ఏర్పడిన తర్వాత కూడా ఇక్కడి విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకునే అధికారులు, నాయకులు కరువయ్యారన్నారు. ట్రాఫిక్ స్తంభించడంతో రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థుల సమస్యలు విని, వారికి నచ్చజెప్పడంతో విద్యార్థులు శాంతించారు. అంతకుముందు వస్తున్న బస్సు పునరుద్ధరించక పోతే మండలస్థాయిలో ధర్నా చేపడుతామని విద్యార్థులు తెలిపారు.



శీలాంపల్లి గేటు వద్ద విద్యార్థుల ధర్నా

గొర్రె కాపరుల అభివృద్ధే లక్ష్యం

- రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల గొర్రెల పంపిణీ
- గొర్రెకాపరుల సంస్థ చైర్మన్ రాజయ్యయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న రాజయ్య యాదవ్

సంగారెడ్డి అర్బన్: రాష్ట్రవ్యాప్తంగా 13,08,132 గొర్రెలు పంపిణీ చేయడం జరిగిందని సంస్థ చైర్మన్ రాజయ్య యాదవ్ అన్నారు. జెడ్పీ అతిథిగృహంలో జెడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మురళీయాదవ్‌తో కలిసి మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ గొర్రెల కాపరుల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో కులవృత్తులకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. గ్రామాల్లో గొర్రెకాపరులు తలెత్తుకొని తిరిగే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7,925 సొసైటీలు ఉన్నాయని, 7లక్షల 60 వేలకు పైగా సభ్యులు ఉన్నారన్నారు. ఇప్పటి వరకు 62,292 యూనిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ వాతావరణాన్ని తట్టుకునే విధంగా 75 శాతం సబ్సిడీతో గొర్రెలు పంపిణీ చేయడం గర్వంగా ఉందన్నారు. సమావేశంలో డాక్టర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఒకటిన సామూహిక సెలవు

తెలంగాణ కాంట్రిబ్యూటరీ పింఛన్ స్కీం ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి

రామాయంపేట (మెదక్) : నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో తాము చేపట్టిన దీక్షలో భాగంగా సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవు పెట్టి నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలంగాణా కాంట్రిబ్యూటరీ పింఛన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం నాడు రామాయంపేటలో జరిగిన సమావేశంలో పాల్గొన్న సంఘం రాష్ట్ర కార్యదర్శి యాదవరెడ్డి, జిల్లా కార్యదర్శి నవీన్ రత్నాకర్ మాట్లాడుతూ ఈఆందోళనకు టీపీటీఎఫ్, పీఆర్టీయూ, ఎస్టీయు, తపస్, టీటీయూ తదితర సంఘాల ప్రతినిధులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు. ఒకటిన ఉపాధ్యాయులంతా సామూహికంగా సెలవు పెట్టి జిల్లా కేంద్రంలో జరిగే ఆందోళనలో పాల్గొనాలని వారు సూచించారు. అంతకుముందు వారు నిరసనకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో రామాయంపేట, నిజాంపేట మండలాల పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు నర్సాగౌడ్, రాజయ్య, వెంకటస్వామి, రవీందర్‌గౌడ్, చక్రవర్తి, శేఖర్, గోపాల్ రెడ్డి, రాములు, రవీందర్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాలసభ్యులు　చిలప్‌చెడ్‌లో వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పెన్షన్ విద్రోహ దినం పోస్టర్ ఆవిష్కరణ

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలకేంద్రమైన చిలప్‌చెడ్‌లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్‌న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1న ప్రవేశ పెట్టిన నూతన పెన్షన్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని, దీనిని నిర్మూలించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులందరూసెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెడుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి, జిల్లా కేంద్రాల్లో ధర్నాలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్, కార్యదర్శి కనకరాజు, టీపీటీఎఫ్ అధ్యక్షుడు రతన్, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, యూపీఎస్సీ సభ్యులు గురివినాయుడు, రగ్యా, విఠల్, మల్లికార్జున్, నాగరాణి, సత్యవతి, రుక్మిణి, మల్లారెడ్డి, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన మండల కంప్యూటర్ ఆపరేటర్ల సమ్మె



శిబిరంలో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

సంగారెడ్డి జోన్ : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో పుష్కర కాలంగా పని చేస్తున్న మండల కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెట్ల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఐకేపీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, ఎల్ ఫోర్, ఎల్ త్రీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి వెంకట్ హామీచ్చారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం వద్ద చర్చలు జరగనున్నాయని, క్షేత్రస్థాయిలో మండల అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల అయిన సెర్ప్ హెచ్‌ఆర్ పాలసీ అమలుతో పాటు కనీస వేతనం రూ.18,500 చెల్లించాలని ప్రసూతి సెలవులను మంజూరు చేయాలని కోరారు. ఈ ఆందోళనలో సంఘం జిల్లా అధ్యక్షురాలు కవిత, శోభన్, మంజుల, మణెమ్మ, లలిత , శోభ పాల్గొన్నారు.

అంతు చిక్కని వ్యాధితో అతలాకుతలం


అంతు చిక్కని వ్యాధితో మంచం పట్టిన లక్ష్మి

- వ్యాధిని నిర్ధారించలేకపోతున్న వైద్యులు
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

దుబ్బాకరూరల్(దుబ్బాక): అంతు చిక్కని వ్యాధితో దుబ్బాక మండలం పెద్దగుండవెల్లికి చెందిన నర్ర లక్ష్మి(45) మూడు సంవత్సరాల నుంచి బాధపడుతోంది. మొదట్లో ఆరోగ్యం బాగా లేకపోవడంతో వైద్యం చేయించుకుంది. చిన్న పాటి వైద్యం చేయించుకుంటే తగ్గుతుందని ఆనుకున్న ఆమెకు రోజు రోజుకు ఆరోగ్యం క్షీణిస్తుంది తప్పా ఆరోగ్యం మెరుగవడం లేదు. పలు చోట్ల వైద్యులు పరీక్షలు చేస్తే ఆమెకు ఎలాంటి జబ్బు బయట పడలేదు. జబ్బు బయటపడక పోవడంతో వైద్యులు హైదరాబాద్ యశోద ఆస్పత్రికి వెళ్లామని చెప్పారు. అక్కడ కూడా లక్ష్మికి వచ్చిన జబ్బును గుర్తించ లేకపోయారు. ఇంటికి వచ్చిన తర్వాత కూడా ఆరోగ్యం క్షిణిస్తుంది. ఏమైంది ఈ వ్యాధి ఎందుకు బయట పడత లేదని బెంగపెట్టుకుంది. ఇప్పటి వరకు వైద్యం కోసం ఎకరం భూమి అమ్ముకుని రూ.5లక్షల వరకు ఖర్చు చేశారు. వీరికి భర్త రాజయ్య, కుమారుడు పర్శరాములు ఉన్నారు. యశోద ఆస్పత్రి వైద్యులు అన్ని విధాల ప్రయత్నించి కొంత మేరకు వ్యాధిని శస్త్ర చికిత్స ద్వారా నయం చేయడానికి రూ.15లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. చేతిలో చిల్లి గవ్వ లేక ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో వైద్యం చేయించు కోవడం లేదు.

చేతిలో చిల్లిగవ్వలేదు..



అంతు చిక్కని వ్యాధితో నా భార్య ఆమె శరీరం ఊగుతుంది. ఎకరం భూమి అమ్మి మూడు సంవత్సరాల నుంచి రూ.5లక్షల వరకు ఖర్చు చేసినం. మాది ఆర్థిక స్థోమత లేని కుటుంబం. నాకు ఒక్క కొడుకు వాడికి ఎక్కువ తెలువది. చివరికి యశోధ ఆస్పత్రికి వెళ్తే డీప్ బ్రెయిన్ స్టిమ్యూలేషన్‌గా గుర్తించి శస్త్ర చికిత్స చేసి నయం చేద్దామని చెప్పింండ్రు. అందుకు రూ.16.5లక్షల వరకు ఖర్చుయితదన్నరు. ఉన్న భూమిని అమ్మితి చేతిలో చిల్లి గవ్వలేక పోయే. దయ చేసి ప్రభుత్వం, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థికసాయం చేస్తే నా భార్యకు మళ్లీ జీవం పోసినవారవుతారు. సాయం అందించదలిచన వారు 9494982987 నంబరును సంప్రదించగలరు.

–నర్ర రాజయ్య, లక్ష్మి భర్త

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు

కలెక్టర్ వెంకట్రామిరెడ్డి


పూజలు చేస్తున్న కలెక్టర్ దంపతులు

కొండపాక(గజ్వేల్): దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని కలెక్టర్ వెంకట్రాంరెడ్డి అన్నారు. కొండపాక మండల పరిధిలోని మర్పడ్గలోని విజయ దుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రం నిర్వాహకులు చెప్పెల హరినాథ శర్మ, బ్రాహ్మణులు కలెక్టరు దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. మొదటి సారి దేవాలయానికి కలెక్టరు దంపతులు రావడంతో విజయ దుర్గా మాత శేశ వస్త్రాలు, పూలు, పండ్ల, గాజులను నిర్వాహకులు అందజేశారు. స్థానిక తహసీల్దార్ ఆరీఫా కలెక్టర్ దంపతులను శాలువాతో సన్మానించారు. అనంతరం దేవాలయం ఆవరణలో కలెక్టర్ సతీమణి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, కొండపాక తహశీల్దార్లు శ్రీనివాస్, ఆరీఫా , వీర్వోలు రవీందర్‌రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలికను ఆదుకోరూ..


విద్యార్థి నాగమణి

సిద్దిపేట రూరల్ : మండల పరిధిలోని రాఘవాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అనాథ బాలిక నాగమణి కిడ్నీ, గొంతు సంబంధిత వ్యాధులతో తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొటుందని, ఆమె చికిత్సకు ఎవరైనా దాతలు సహకరించాలని పాఠశాల ఇన్‌చార్జి పద్మ కోరారు. మంగళవారం అమె విలేకరులతో మాట్లాడుతూ నాగమణిని ప్రభుత్వం అనాథ బాలికగా గుర్తించి పాఠశాలలో చేర్పించారు. ఇప్పుడు ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. వైద్యం చేయించడానికి ఎవరూ లేనందున హాస్టల్‌లోనే ఉంచుతున్నామన్నారు. ప్రభుత్వంగాని, ఎవరైనా దాతలు గాని సరైన వైద్యం చేయిస్తే చదువుకొని మంచి పేరు తెచ్చుకుంటానని బాలిక తెలిపింది.

భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ వెంకట్రామిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామిరెడ్డి

సిద్దిపేట టౌన్ : జిల్లా పరిధిలో నిర్మించతలపెట్టిన మల్లన్న సాగర్, కొండ పోచమ్మ జలాశయాల నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకట్రామిరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో జేసీ పద్మాకర్‌తో కలిసి అటవీ, ఆర్‌డబ్ల్యూఎస్ ,ఉద్యానవన, ఆర్‌అండ్‌బీ, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్‌లతో కొండ పోచమ్మ, మల్లన్న సాగర్ భూసేకరణ ప్రక్రియపై గ్రామాల వారీగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న భూములకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని సూచించారు. నిర్వాసితుల భూములకు స్ట్రక్చర్ విలువను వెంటనే మదింపు చేయాలని అధికారులను ఆదేశించారు. అసైన్డ్ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి వివరాలతో, మ్యాపులతో రిపోర్టు చేయాలని ఆదేశించారు. పట్టా భూములకు సంబంధించి గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి అవసరమైన ప్రాథమిక ప్రకటన, రూఢీ ప్రకటనలు పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేసి జారీ చేయాలని ఆదేశించారు. భూసేకరణను వేగంగా పూర్తి చేసి నష్టపరిహారం త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షలో ఆర్డీఓలు ముత్యంరెడ్డి, విజయేందర్, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీధర్ రావు, జిల్లా ఉద్యాన అధికారి రామలక్ష్మి, ఆర్‌డబ్ల్యూస్ ఈఈ శ్రీనివాసచారి, ఆర్‌అండ్‌బీ ఈఈ బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

2013 చట్టం పరిధిలో భూసేకరణ చేయాలి


దీక్షలో కూర్చున్న గ్రామస్తులు

తొగుట(దుబ్బాక): ప్రాజెక్టుల నిర్మాణం కోసం 2013 చట్టం పరిధిలో భూసేకరణ చేయాలని వేములఘాట్ గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొమురవెల్లి మల్లన్న సాగర్ ముంపు గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు నేటికి 444వ రోజుకు చేరాయి. మంగళవారం దీక్షలో పోశయ్య, కనకారెడ్డి, సత్తయ్య, నర్సింహారెడ్డి, నాగరాజు, రాజయ్య, ఉపేందర్‌రెడ్డి, రాజేశం, ఐలయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.

గజ్వేల్‌లో 'కొత్వాల్ వెంకట్రామిరెడ్డి' జయంతి


నివాళులు అర్పిస్తున్న సంఘం సభ్యులు

గజ్వేల్‌రూరల్ : రాజా బహదూర్ కొత్వాల్ వెంకట్రామిరెడ్డి జయంతిని గజ్వేల్‌లో రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సలహాదారు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వందేళ్ల క్రితమే విద్యార్థుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు విజయాభాస్కర్‌రెడ్డి, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, ఊడెం కృష్ణారెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య

సిద్దిపేట ఎడ్యుకేషన్ : జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని డీఈఓ కృష్ణారెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇటీవల పలు జర్నలిస్టు సంఘాల నాయకుల వినతి మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర్వుల ఆదేశాలతో జర్నలిస్టుల పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా చేర్చుకోవాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఆయన సూచించారు.

ప్రజా విశ్వాసం కోల్పోయిన సర్కారు


జెండా ఆవిష్కరిస్తున్న ప్రతాప్‌రెడ్డి

చిన్నకోడూరు(సిద్దిపేట): టీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల విశ్వాసం కోల్పోయిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం చిన్నకోడూరులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం పథకాల పేరిట ప్రజలను మోసం చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు దరిపల్లి చంద్రం, మధుసూదన్‌రెడ్డి, అలసాని రాజశ్రీ, గట్టు శ్రీనివాస్, దరిపల్లి శ్రీను, పాతూరి ఎల్లారెడ్డి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్



సిద్దిపేటఎడ్యుకేషన్ : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్‌వీ శ్రీకాంత్ నియమించారు. మంగళవారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు జూ పాక శ్రీనివాస్ జిల్లా కమిటీలో పలువురికి నియామక ఉత్తర్వులు అందజేశారు. సహాయ కార్యదర్శులుగా మధు, హరీశ్, ఉపాధ్యాక్షులుగా పవన్, తిరుపతి, కోశాధికారిగా అజారొద్దిన్‌లను నియమించారు.

సాక్షి సంగారెడ్డి
బుధవారం | ఆగస్టు | 23 | 2017

వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
గౌతమ్‌నంద:
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
లై: సితార
జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15,
6.15, 9.15
నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి



కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు

పట్టణంలోని ఎడ్లబజార్ బసవేశ్వర మందిరం వద్ద గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేయాలి.
- సదాశివపేట(సంగారెడ్డి)

న్యూస్ బాక్స్

పిల్లలకు టీకాలు తప్పనిసరి

కొండాపూర్(సంగారెడ్డి):ప్రాణాంతకమైన మీజిల్స్, రూబెల్లా వంటి వ్యాదులనుంచి పిల్లలను రక్షించుకునేందుకు ఒకే వ్యాక్సిన్ వేయడం జరుగుతుంది.కోనాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు రామక్రిష్ణారెడ్డి అన్నారు.మండల పరిదిలో గల కోనాపూర్ గ్రామంలో మంగళవారం పాఠశాలలో మీజిల్స్,రూబెల్లా వ్యాదులకు విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యాయులు మాట్లాడుతూ 9 నెలల నుండి 15 సంవత్సరాలు గల పిల్లలందరికీ మీజిల్స్,రూబెల్లా టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. వైద్య సిబ్బంది లక్ష్మి,ఆశా వర్కర్ అమృత, ఉపాద్యాయులు స్వరూప,చిన్నాదేవి,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

సంగారెడ్డి రూరల్:కంది మండల పరిధిలోని ఇంద్రకరణ్‌లో డ్వాక్రా భవన నిర్మాణానికి రూపాయాలు పది లక్షలు మంజూరు చేసిన మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే ప్రభాకర్‌కు జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ నారాయణ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. గత నెల హరితహారంలో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చిన మంత్రి హరీశ్‌రావు డ్వాక్రా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

క్రీడాకారుల ఎంపిక

సదాశివపేట: చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను కనబర్చి పతకాలు సాధించాలని ఎంఈఓ అంజయ్య క్రీడాకారులకు సూచించారు, మంగళవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల అవరణలో స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌లో మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. మండలం నుంచి 45 మంది ఖబడ్డీ 15మంది, ఖోఖో 15మంది, వాలీబాల్‌లో 15 మంది గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు, క్రీడాపోటీలకు 10 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు,

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

సంగారెడ్డిక్రైం: రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు.మంగళవారం సంగారెడ్డిలోని ఆర్టీసీ డిపో ఆవరణలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వాల పాలనలో ఆర్టీసీని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.కేసీఆర్ సర్కార్‌లో ఎన్నడు లేని విధంగా కార్మికుల సంక్షేమం కోసం44 శాతం ఫిట్‌మెంట్ పెంచారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల సంక్షేమం కోసం టీఎమ్‌యూ గౌరవ అధ్యక్షుడు మంత్రి హరీశ్‌రావు ఎంతో కృషి చేస్తున్నారనీ గుర్తు చేశారు.సంగారెడ్డి ఆర్టీసీ డిపో ఆవరణలో కార్మికుల కోసం విశ్రాంతి భవన నిర్మాణానికి ఏసీడీపీ నిధుల నుంచి రూ 10 లక్షలు మంజూరు చేస్తాననీ హామీ ఇచ్చారు. టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మురళీయాదవ్ , టీఎమ్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్దామరెడ్డి, కార్యదర్శి థామస్‌రెడ్డి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

వృక్షాలతోనే మనుగడ: డీఎస్పీ

సంగారెడి క్రైం: వృక్షాలతోనే మానవుని మనుగడ ఆధారపడి ఉందని సంగారెడ్డి డీఎస్పీ తిరుపతన్న అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని సీఎస్ఐ చర్చి బృందం ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా 340 మొక్కలను నాటారు. డీఎస్పీ మొక్కలు నాటి నీరు పోశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని, దాని వలన పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామన్నారు.

డీజేలకు అనుమతి లేదు

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, పండగల సమయంలో డీజేలకు అనుమతి లేదన్నారు. ఇతరులను కించపరిచే విధంగా ప్రవర్తించకూడదని, ఎవరికీ ఇబ్బంది కలిగించకుండా ఉత్సవాలు, ఊరేగింపులను జరుపుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు విధిగా దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తులను డీఎస్పీ కార్యాలయంలో పూర్తి సమాచారంతో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న డీఎస్పీ తిరుపతన్న

రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి



సదాశివపేట: రెడ్డి కార్పొరేషన్‌కు రూ. వెయ్యి కోట్లు కేటా యించాలని రెడ్డి పరివార్ మండల ప్రధాన కార్యదర్శి పాండురంగారెడ్డి పేర్కొన్నారు, రెడ్డిపరివార్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని శ్రీ బసవ సేవాసదన్ కల్యాణ మండపంలో శ్రీ రాజ బహద్దుర్ కొత్వాల్ వెంకటరామరెడ్డి జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, నాయకులు గోపాల్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, రెడ్డి బందువులు పాల్గొన్నారు,

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

సదాశివపేట: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న ప్రభుత్వ ఉద్యోగులందరు తప్పని సరిగా ఖిలాఫత్ దివాస్ పాటించి సామూహిక సెలవులు పెట్టాలని టీఎస్‌సీపీఎస్ఈఏ మండల అధ్యక్షుడు శివశంకర్ పిలుపునిచ్చారు, మంగళవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు ఖిలాఫత్ దివాస్ సామూహిక సెలవు వాల్‌పోస్టర్‌ను సంఘ నాయకులు ఆవిష్కరించారు.

టీకాలపై అవగాహన కల్పించాలి



సంగారెడ్డి రూరల్:ప్రాణాంతకమైన మీజిల్స్ (తట్టు), రూబెల్లా వ్యాధుల నిర్మూలనలో అందరు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని ఆరోగ్యశాఖ హెచ్ ఈఓ లక్ష్మినారాయణ , సర్పంచ్ వనజా జనార్ధన్ తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలకు ఈ వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ఎంఆర్ టీకాలను వేయించాలన్నారు. అందుకు అనుగుణంగా పిల్లల తల్లిదండ్రులకు ఎంఆర్ టీకాల ప్రయోజనాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాల్టీకి మట్టి ప్రతిమలు అందజేత

సంగారెడ్డి టౌన్:హైదరాబాద్ మహానగర అబివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీఏ) మున్సిపాలిటీకి రెండు వేల మహాగణపతి మట్టి విగ్రహాలను మున్సిపాల్ అధికారులకు అందజేశారు. మున్సిపల్ మేనేజర్ దేవేందర్ రాజు మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించిన అనంతరం నిమజ్జనం చేస్తే పర్యావరణానికి ఎలాంటి హాని కలగదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ , కమిషనర్ చేతులమీదుగా గురువారం ప్రజలకు విగ్రహాలను అందజేస్తామన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

సదాశివపేట: గణేష్ నవరాత్రులు, బక్రీద్ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని సంగారెడ్డి డీఎస్పీ తిరుపన్న సూచించారు. శాంతియుత వాతావరణలో పండుగలు గణేష్‌ఉత్సవాలు జరుపుకోవాలన్నారు, మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ ఇస్వాక్‌ఆబ్‌ఖాన్, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ. రాజు, కౌన్సిలర్లున్నారు.

ఇంటర్వ్యూ

అంశం: పంచాయతీరాజ్



దామోదర్
పీఆర్ ఈఈ

ప్రశ్న :పంచాయితీ రాజ్ పరిధిలో ఏఏ పనులు చేపడుతున్నారు?

జవాబు: ప్రభుత్వం చేపట్టే ఆభివృద్ధి పథకాల్లో పంచాయితీ రాజ్ కీలకంగా వ్యవహరిస్తోంది. గ్రామాభివృద్ధిలో భాగంగా పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ, కమ్యూనిటీ హాల్స్, మురుగు కాలవలు, సీసీరోడ్లు, పంచాయితీ రోడ్లు ఇతరాత్ర పనులు చేపడతాం

ప్రశ్న : మీ పరిధిలో ఇటీవలే మంజూరైన పంచాయతీ భవనాల పరిస్థితి ఏమిటి?

జవాబు: శిథిలావస్థలో, అవసరమైన చోట్ల పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. ఒక్కో భవనానికి రూ.13 లక్షలు కేటాయించాం. కొన్నిచోట్ల శంకుస్థాపనలు చేశారు. గ్రామీణ ఉపాధి హామీ ద్వారా మంజూరైన నిధులతో పంచాయతీ భవనాలు నిర్మించాం.

ప్రశ్న:జెడ్పీభవనం నత్తనడకన ఎందుకు కొనసాగుతోం ది?

జవాబు: రూ, 5కోట్లతో జెడ్పీ భవన నిర్మాణం కొనసాగుతున్న మాట వాస్తవం.మార్చిలో సదరు కాంట్రాక్టర్‌కు అగ్రిమెంటు అయింది. గడువు ఏడాదిన్నర ఉంటుంది. నాణ్యతతో కూడిన పనులు చేయిస్తున్నాం. క్వాలిటీ సెల్ తమ శాఖ అధికార్లతో ఎప్పటికప్పుడు తనిఖీలు చేయిస్తున్నాం

–సంగారెడ్డి అర్బన్

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బీహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలచప్పాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూని' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నది తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుథియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం లోని 'శిహవా' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రహ్మణి

44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బండార్ పుంచ్ శిఖరం
2) జనసావో కొండలు
3) వరాహా పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బీహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాశ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధూ
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బీహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{½}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these



IBPS RRB Special
Quantitative Aptitude

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5 (x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x (x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y (5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$ ***Ans: e***

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
∴ C = 1000
∴ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d

7. A ⇒ $\frac{1}{3}$rd work in 4 days
A ⇒ total work in
3 × 4 = 12 days.
B ⇒ $\frac{1}{6}$th work in 3days
B ⇒ total work in
6 × 3= 18 days
C ⇒ half the work in 5 days
C ⇒ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c

8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
∴ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituting eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a

12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***

13. A : B
3 × 4 : 5 × t
Profit ratio = $\frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
∴ x = Rs.500/- ***Ans: c***

15. 6 7 16 51 208 **?=1045** 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
∴ ? = (208 + 1) × 5 = 1045
Ans: a


16. 3 5 8 12 17 **? = 23** 30
+2 +3 +4 +5 +6 +7
∴ ? = 17 + 6 = 23 ***Ans: e***

17. 1 ⇒ 1^3, 8 ⇒ 2^3, 27 ⇒ 3^3,
64 ⇒ 4^3, ? = 5^3 ⇒ 125
216 ⇒ 6^3, 343 ⇒ 7^3
∴ ? = 5^3 = 125 ***Ans: c***

18. 4 6 12 **?=30** 90 315 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
∴ ? = 12 × 2.5 = 30
Ans: d


19. 18 21 16 **23** 12 25 ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
∴ ? = 25 – 17= 8 ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి–విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి–విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు




1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.



లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





సింగూరు నిండేనా..?

- గట్టి వర్షం పడితేనే...
- నేటికి టీఎంసీ నీరు కూడా చేరని వైనం
- ఆందోళనలో ఆయకట్టు రైతులు


సింగూర్ ప్రాజెక్టు

పుల్‌కల్(అందోల్): ఇప్పటికి వర్షాకాలం ప్రారంభమై దాదాపుగా మూడు నెలలు కావస్తోంది. కానీ ఇంత వరకు ఒక్కసారి కూడా భారీ వర్షం పడలేదు. దీంతో సింగూర్ ప్రాజెక్ట్‌లోకి సరిపడ నీరు చేరలేదు. ప్రస్తుత పరిస్థితిలో గోదవరి నది పరివాహక ప్రాతంలోని అన్ని ప్రాజెక్టులు నిండి జళకళ సంతరించుకున్నాయి. కానీ సింగూర్ ప్రాజెక్టులోకి మాత్రం ఈ సారి కనీసం ఒక టీఎంసీ నీరు కూడ రాలేదు. సరైన వర్షాలు లేక పోయినా ప్రాజెక్టులోని నీటితో పుల్‌కల్, అందోల్ మండల పరిధిలోని చెరువులు, కుంటల కిందా ఎడమ కాల్వ ద్వారా సాగుకు నీటిని వినియోగింస్తున్నారు. గతంలో జంట నగరాలకు తాగు నీటి అవసరాల కోసం ప్రాజెక్టు నుంచి ఏడాదికి రెం డు నుంచి ఐదు టీఎంసీల నీటిని విని యోగించేది. అది ప్రస్తుతం నిలిచి పోయింది. దాంతో పాటు ఘణ పురం ఆయకట్టు కింద సాగుకు 0.50 టీఎంసీల నీటిని రెండు విడతలుగా ఇ వ్వాల్సి ఉంది. మరో రెండు టీఎంసీల నీటిని నిజాంసాగర్ అయా కట్టు సాగు అవసరాల కోసం నీటిని విడుదల చేయాల్సి ఉంది. గత ఎడాది మాదిరిగానే అగస్టు 22 నాటికి కేవలం 18.02 టీఎంసీల నీటి మట్టం ఉంది. గత ఎడాది ఇదే సమయంలో 14.02 టీఎంసీల నీటి మట్టం ఉంది. కానీ సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 6 వరకు కురిసిన భారీ వర్షాలతో డెడ్‌స్టోరేజీలో ఉన్న ప్రాజెక్టు సమార్థ్యం 29.99 టీఎంసీల నీటి మట్టానికి చేరుకుంది. ఈ సారి జూలై 18 నుంచి ప్రాజెక్టులోకి స్వల్పంగా నీటి మట్టం పెరిగుతూవచ్చింది. కానీ ఇప్పటి వరకు కనీసం ఒక టీఎంసీల నీటి ఇన్‌ఫ్లో కూడ లేకపోయింది.

క్రీడాకారుల ఎంపిక



కొండాపూర్(సంగారెడ్డి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలంలో అండర్–14 ,అండర్–17 బాలుర క్రీడాకారుల జట్లను మంగళ వారం స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఎంపిక చేశారు. కబడ్డీ అండర్–17 విభాగంలో వివిధ పాటశాలకు చెందిన 12 మందిని, అండర్–14లో 12 మందిని, అండర్–17 విభాగంలో వాలీబాల్‌లో 13 మందిని, అండర్–14లో 12 మందిని, ఖో–ఖో అండర్–17లో 14 మంది, అండర్–14లో 15 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు సంగారెడ్డి జెడ్పీహెచ్‌ఎస్ బాలుర ఉన్నత పాటశాల పీడీ అశోక్ తెలిపారు.

-సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి



వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

డీఈఓ విజయ కుమారి


విద్యార్థితో బోర్డుపై రాయిస్తున్న డీఈఓ

పటాన్‌చెరు టౌన్ : వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఈఓ విజయ కుమారి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు మండల పరిధిలోని ముత్తంగి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికను, పాఠశాలలోని తరగతి గదులను ఉపాధ్యాయులతో కలసి పరిశీలించారు. విద్యార్థులకు త్రీ ఆర్స్ (రీడింగ్,రైటింగ్,అర్థమెటిక్)పై బోధన ఎలా ఉందని ఉపాధ్యాయులను అడిగి తెలసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మల్లేశం, పోచయ్య, చారి, కిషణ్, మంజుల, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.


‘మల్లయ్యగిరి’లో వైభవంగా బోనాలు



మండల పరిధిలోని కుప్పానగర్–చీలపల్లి శివారులోని మల్లయ్యగిరి ఆశ్రమానికి బోనాలు, పల్లకి సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని తుమ్మన్‌పల్లి గ్రామ పంచాయతిలోని సంగం(కే), చీలపల్లి గ్రామస్తులు బోనాలు ఎత్తుకుని ఆశ్రమానికి భక్తి శ్రద్ధలతో సమర్పించారు. ఆశ్రమ పీఠాధిపతి బస్వలింగమహరాజ్ పల్లకిసేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ బాణా సంచాలు పేలుస్తూ మల్లయ్యగిరికి భక్తులు తరలివెళ్లారు.

-ఝరాసంగం(జహీరాబాద్)

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి..



సెల్ఫీ తీసి పంపండి

రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి.

మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి **9010505588** నంబరుకు వాట్సాప్ చేయండి.
మీ పేరు, చిరునామా కూడా పంపండి.
ఎంపిక చేసిన ఫొటోలను ఆదివారం సంచికలో ప్రచురిస్తాం.





ఝరాసంగం మండల పరిధిలోని వనంపల్లి గ్రామ శివారులోని తారు రోడ్డు కోతకు గురి అయింది. పక్కనే పిచ్చి గడ్డి నిండిపోయింది. గుంత ఉన్న విషయం తెలియక ప్రయాణికులు అయోమయానికి గురవుతున్నారు. అదుపుతప్పి అందులో పడిపోయే ప్రమాదం ఉంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9948499244

ప్రారంభోత్సవానికి సిద్ధంగా సబ్‌స్టేషన్

- రూ.1.36 కోట్లతో నిర్మాణం
- ఐదు గ్రామాలకు విద్యుత్ సరఫరా
- తీరనున్న లోఓల్టేజీ సమస్య

కోహీర్(జహీరాబాద్): మండలంలోని సజ్జాపూర్ గ్రామంలో చేపట్టిన విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. సబ్‌స్టేషన్ యార్డు, సిబ్బంది గది, ప్రహరీ ఫెన్సింగ్, గేటు నిర్మించారు. సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తే ఆయా గ్రామాల ప్రజలకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉంది. వినియోగంలోకి వస్తే మండలంలో లో ఓల్టేజీ సమస్య దాదాపు తీరిపోతుందని భావిస్తున్నారు. సజ్జపూర్ గ్రామ శివారులో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి 2014–15 ఆర్థిక సంవత్సరంలో రూ.1.36 కోట్లు నిధులు మంజూరైయాయి. గత సంవత్సరం మే నెలలో డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇది వరకే ట్రయల్‌రన్ చేసి చూసారు. ఇక ప్రారంభోత్సవం చేయడమే తరువాయి ఆయా గ్రామాలకు విద్యుత్తు సరఫరా చేయడానికి అవకాశం ఉంటుంది. సబ్‌స్టేషన్ వినియోగంలోకి వస్తే సజ్జాపూర్‌తోపాటు పీచేర్యాగడి, పీచేర్యాగడి తండా, మాచిరెడ్డిపల్లి, ఖానాపూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయనున్నారు. ఆయా గ్రామాల రైతులు చాలా కాలంగా లో ఓల్టేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లో ఓల్టేజీ వల్ల మోటార్లు, స్టాటర్లు, విద్యుత్ పరాకరాలు కాలిపోయి తీవ్ర నష్టాలు ఎదుర్కోవలసి వచ్చింది. రైతులు, స్థానిక నాయకుల కోరిక మేరకు అధికారులు సజ్జాపూర్ గ్రామ శివారులో సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. అయితే సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమగు రెండెకరాల భూమిని ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ శివారులోని 27 సర్వే నంబరు భూమిలో 1.20 ఎకరాలు, రైతు గోవర్ధన్‌రెడ్డి తన భూమిలోని అర ఎకరం సబ్‌స్టేషన్ నిర్మిణానికి ఇచ్చారు. దీంతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ప్రస్తుతం సజ్జాపూర్, మాచిరెడ్డిపల్లి, పీచేర్యాగడి, పీచేర్యాడి తండా, ఖానాపూర్ గ్రామాలకు కోహీర్ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరుగుతోంది. సజ్జాపూర్ సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే కోహీర్ సబ్‌స్టేషన్‌పైన భారం తగ్గిపోయి రెండు సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య తీరనుంది. పైగా విద్యుత్ ఇబ్బందులు తగ్గిపోయి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి మంజూరైన సబ్‌స్టేషన్ సైతం నిర్మిస్తే పూర్తిస్థాయిలో విద్యుత్ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. సాధ్యమైనంత వెగంగా సజ్జాపూర్ సబ్‌స్టేషన్‌ను వినియోగంలోకి తేవాలని, వెంకటాపూర్ గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.



సజ్జాపూర్ గ్రామ శివారులో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్

న్యూస్ బాక్స్

మట్టి విగ్రహాల పంపిణీ



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న సిబ్బంది

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రదాపాధ్యాయుడు కుమారస్వామి, ఫిజికల్ డైరెక్టర్ కిషోర్‌బాబూలు మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. మంగళవారం పాఠశాల ఆవరణలో మట్టితో వినాయకులను తయారు చేసే విధానంపై పీడీ కిషోర్‌బాబూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వినాయక చవితి పండుగకు విద్యార్థులు తమ తమ ఇంట్లో మట్టితో తయారు చేసిన వినాయకులను ప్రతిష్టి నిమజ్జనం చేయడంతో ఏలాంటి కాలుష్యం ఉండదని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజుకుమార్, రాజు, ఈశ్వర్, వెంకట్‌రెడ్డి, రమేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



భవానీ మందిరం వద్ద భక్తుల సందడి

జహీరాబాద్ టౌన్: శ్రావణ మాసం ముగింపు సందర్భంగా మంగళవారం గ్రామ గ్రామాల్లో ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని మాణిక్‌ప్రభు, హనుమాన్ మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. రంజోల్ గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద కూడ అన్నదానం నిర్వహించారు. గ్రామ ప్రజలంతా అన్నదానంలో పాల్గొన్నారు. చిన్నహైదరాబాద్ గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద ప్రసాదం వితరణ చేశారు. పట్టణంలోని భవానీ మందిరంలో శ్రావణ సమాప్తి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి మహా హారతి నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

డీలర్లకు డిజిటల్ కష్టాలు



వినతిపత్రం ఇస్తున్న డీలర్లు

కోహీర్(జహీరాబాద్): నిత్యవసర సరుకులు పంపిణీ చేయడానికి సరఫరా చేసిన బయోమెట్రిక్, తూకం యంత్రాలు సక్రమంగా పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండల డీలర్లు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం కోహీర్ డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్ స్వామికి వినతిపత్రం సమర్పించారు. సరుకులు వచ్చి 15 రోజులౌతున్నా బయోమెట్రిక్ యంత్రాలు సక్రమంగా పనిచేయకపోవడంతో వినియోగదారులకు సరుకుల పంపిణీ చేపట్టలేకపోతున్నామని తెలిపారు. సంబంధిత ఇంజనీర్‌కు, హెల్ప్‌లైన్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ప్రయోజనం లేకుండా పోతుందని పేర్కొన్నారు. వినియోగదారుల నుంచి వస్తున్న వత్తిడిని తట్టుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. వినాయకచవితితో పాటు నెల పూర్తి కావస్తుండడంతో బయోమెట్రిక్, తూకం యంత్రాలు సక్రమంగా వినియోగంలోకి వచ్చేంత వరకు పాత పద్ధతిలో సరుకుల పంపిణీకి అనుమతి ఇవ్వాలని వారు అధికారులను కోరారు. కార్యక్రమంలో డీలర్లు అశోక్, మరియమ్మ, నర్సింహారెడ్డి, ప్రతాప్, అనంత్‌రామ్, సద్గుణ, ఈశ్వరయ్య, ఆనందం, బి.శ్రీనివాస్, ప్రమీల పాల్గొన్నారు.

బీరువా బహూకరణ

జహీరాబాద్ టౌన్: మండలంలోని సత్వార్ గ్రామ వీరశైవలింగాయత్ సమాజ్‌కు బీజేపీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్ బీరువా బహూకరించారు. మంగళవారం బసవ మంటపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బిరువా అందచేశారు. పార్టీ మండల అధ్యక్షుడు విశ్వనాథ్ యాదవ్ ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో బ్లాక్ డే

జహీరాబాద్ టౌన్: ఏడో వేతన సవరణ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని కోరుతూ మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు బ్లాక్ డే పాటించారు. భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి విధులను నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీసీజీటీఏ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ రాజిరెడ్డి మాట్లాడుతూ అఖిల భారత యూనివర్శిటి, కళాశాల ఉపాధ్యాయుల సమాఖ్య పిలుపు మేరకు బ్లాక్ డే నిర్వహించామన్నారు. కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ కమిటీ సిఫార్సులను అమలు చేయడంలో జాప్యం చేస్తుందన్నారు. తక్కువ వేతనంతో పనిచేస్తున్నమన్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారించాలన్నారు. లేని ఎడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్‌రాజు, అధ్యాపకులు జలీల్, వీరబాబు, ఆశోక్, సుజాత, అరుణ బాయి, సైదులు, ఆయెషా బేగంలు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

స్థలం కేటాయించాలి



ఝరాసంగం(జహీరాబాద్): మండల బర్దీపూర్ గ్రామంలో హిందువులకు శ్మశానవాటిక లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. గతంలో గ్రామ శివారులోని 6 గుంటలు కేటాయించారు. ప్రస్తుతం ఆ ప్రదేశంలో పూర్తిగా నిండిపోయింది. దీంతో స్థలం లేక ఇబ్బందులు పడాల్సివస్తుంది. పలు మార్లు ఉన్నతాధికారులకు విన్నపించినా పట్టించుకోవటం లేదు. అధికారులు స్పందించి స్థలం కేటాయించి, సమస్యను తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– రాజు, బర్దీపూర్

వెండితెర



ఫిదా: మోహన్
11.30, 2.30, 6.30, 9.30

బాహుబలి-2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)

నేనే రాజు నేనే మంత్రి:
సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.

జయ జానికి నాయక: అనురాగ్
(11.30, 2.30, 6.30, 9.30)

విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

జహీరాబాద్ టౌన్: తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పొద్దుటూరి శ్రీనివాస్‌గుప్త కోరారు. ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నయాబ్ తహసీల్దార్ దశరథ్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సుధీర్‌బండారీ, విశ్వనాథ్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, అల్లాడి బక్కయ్యగుప్త, నసీర్ పటేల్, రాఘవేంద్రనాయక్, పూల సంతోష్, బండి వెంకట్, అర్చన సరడా పాల్గొన్నారు.

వంటశాల నిర్మాణం కోసం కొలతలు

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): మండల కేంద్రంలో వంటశాల నిర్మాణం కోసం పాఠశాల ఆవరణలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఎపీఓ అశోక్‌కుమార్ కొలతలు నిర్వహించి పనులు ప్రారంభించారు. మంగళవారం బర్ధీపూర్ పాఠశాల్లో నూతన వంటగది నిర్మాణం కోసం స్థలాన్ని ఎంపీక చేశారు. వంటశాల నిర్మాణం కోసం రూ.2 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. నెల రోజుల్లో వంటశాల నిర్మాణం పనులు పూర్తి చేసి వినియోగంలోకి వచ్చేలా చూస్తామని ఎపీఓ తెలిపారు. కార్యక్రమంలో జనప్రియ సోసైటి అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, టీపీ శామయ్య పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు మీజిల్స్ రుబెల్లా టీకా వేసే కార్యక్రమం కొనసాగుతుంది. ఆరో రోజైన మంగళవారం మండల పరిధిలోని మెరియంపూర్, చీకూర్తి, కాకిజన్‌వాడ, చాల్కి, బసంత్‌పూర్ తదితర గ్రామాల్లో విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమాన్ని వైద్యులు ప్రశాంతి, సుదాకర్ తదితరులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాండురంగారెడ్డితో పాటు హెల్త్ సూపర్ వైజర్ శ్యామల, సిబ్బంది మొగులయ్య, గోపిరాజ్, సరళ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

పంట కాదు.. పిచ్చి మొక్కలు!



ఏపుగా ఎదిగి పూతకొచ్చిన ఈ పంటేమిటని ఆశ్చర్యపోతున్నారా! విత్తనాలు విత్తి, ఎరువువేసి, సస్యరక్షణ చర్యల చేపట్టి.. శ్రదగా పెంచినట్లు కనిపించే ఈ మొక్కలను పంట అనుకుంటే పొరపాటే. పంటలను పాడు చేయడానికి పుట్టిన పార్థీనీయం గడ్డి ఇది. వాడుక భాషలో గంజాయి అలం, కాంగ్రెస్ అలం అంటూ అనేక పేర్లతో పిలుస్తారు. మండలంలోని ఖానాపూర్ గ్రామ శివారులో సాగుచేయకుండా వదిలేసిన పొలంలో ఎదిగిన అలం పంటను తలపిస్తోంది. కొన్నేళ్లుగా రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్న అలాన్ని నిరోధించడానికి చర్యలు తీసుకోవాలి. - కోహీర్(జహీరాబాద్)

'సామూహిక సెలవు' పోస్టర్ విడుదల



జహీరాబాద్ టౌన్: మాట్లాడుతున్న నాయకులు



ఝరాసంగంరూరల్: పోస్టర్ విడుదల చేస్తున్న ఉద్యోగులు

జహీరాబాద్ టౌన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న ఉద్యోగ, ఉపాధ్యాయుల సామూహిక సెలవులు పెట్టి నిరసన తెలుపుతామని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో 'సామూహిక సెలవు' పోస్టర్‌ను విడుదల చేశారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద నిరసనలు తెలుపుతామన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ రావు, టీటీఎఫ్ నాయకుడు రాంచందర్ భీంవంశీ, పలు సంఘాల నాయకులు జనార్ధన్‌రెడ్డి, రాంతీర్థం నర్సింలు, దత్తాత్రి, నాగేంద్రం, బిచ్చయ్య, నిజామొద్దీన్, సిరాజొద్దీన్, నీలకంఠం, సుధాకర్ కిష్టయ్య, వెంకటేశం ఉన్నారు.

ఉద్యోగులు సహకరించాలి...

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): ఖీలాఫత్ దివాస్ పురస్కరించుకోని సామూహిక సెలవులకు ఉపాధ్యాయులు సహకారించాలని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి కొరారు. మంగళవారం ఝరాసంగం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వివిధ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన నాయకులు వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు జీవన్, మల్లేషం, రాజుకుమార్, రత్నయ్య, రాజు, ఓంకార్‌స్వామి, వెంకట్‌రెడ్డి, రషీద్, నాగేష్, అమృత్, స్టార్‌లీన్, నాగేశ్వర్‌రావు, రమేష్, శివరత్నం, కిషోర్‌బాబూ ఉన్నారు.

రికార్డు స్థాయిలో బిల్వార్చన

- మూడు లక్షలు దాటిన కార్యక్రమం
- ఆఖరి రోజు 51 వేలు



రాచన్నస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బిల్వార్చన

కోహీర్(జహీరాబాద్): సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బడంపేట శ్రీ రాచన్న స్వామి ఆలయంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లక్ష బిల్వార్చన కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది. బిల్వార్చన మూడు లక్షలు దాటి రికార్డు సృష్టించింది. ఆఖరి రోజైన మంగళవారం 55 జంటలు పాల్గొని 51 వేల బిల్వార్చన చేశారు. బడంపేట శ్రీ రాచన్న స్వామి ఆలయంలో శ్రావణమాస పర్వదినాలను పురస్కరించుకొని 2015లో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. బిల్వార్చనతో పాటు అమ్మవారికి కుంకుమార్చన, పల్లకీ సేవా కారక్రమాలు నిర్వహించారు. ఊహించిన కంటే ఎక్కువ బిల్వార్చన జరగడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. నెల రోజుల పాటు బిల్వార్చన కార్యక్రమంలో పాల్గొన భక్తులకు ఆలయ కార్యనిర్వాహణ అధికారి శివరుద్రప్ప కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, మాజీ సర్పంచ్ రాచయ్య స్వామి, సోమలింగం, సభ్యులు శ్రీనివాస్ స్వామి ఉన్నారు.

వెంకట్‌రాంరెడ్డికి ఘన నివాళి



నివాళి అర్పిస్తున్న నాయకులు

జహీరాబాద్: రాజ్ బహదూర్ వెంకట్‌రాంరెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం నేతలు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక నాయకులు కె.దశరథరెడ్డి, మోహన్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



పండ్లను పంపిణీ చేస్తున్న చిరంజీవి అభిమానులు

జహీరాబాద్ టౌన్: మెగాస్టార్ చిరంజీవి 62 జన్మదిన వేడుకలను అభిమానులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అంజనిపుత్ర చిరంజీవి ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంజనిపుత్ర చిరంజీవి ప్రజా సేవా సమితి నాయకులు బాబూ, విఠల్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజ్, సుధాకర్, విఠల్ అభిమానులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



సుమలత

అంశం: విద్యాప్రమాణాలు

ప్రత్యేక అధికారి, కేజీబీవీ న్యాల్‌కల్

ప్రశ్న: కేజీబీవీని ఎప్పుడు ఏర్పాటు చేశారు? వాటి ఉద్దేశం ఏమిటీ?

జవాబు: కేజీబీవీని 2011లో ఏర్పాటు చేశారు. బడికి రాకుండా మధ్యలోనే బడి మానేసిన వారిని తిరిగి బడికి వచ్చేలా చేసి మంచి విద్యను అందించేందుకు వీటిని ఏర్పాటు చేశారు.

ప్రశ్న: కేజీబీవీలో ఎంత మంది బాలికలను చేర్చుకుంటారు? ఏ పద్ధతిన చేర్చుకుంటారు?

జవాబు: కేజీబీవీలో 200 మంది బాలికలను చేర్చుకుంటాం. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అవసరమైతే ఎక్కువ కూడా చేర్చుకుంటాం. ఆర్థికంగా వెనుబడిన వారితో పాటు తల్లిదండ్రులు లేని వారు, కార్మికుల పిల్లలు, వివిధ కారణాల చేత మధ్యలో బడి మానేసిన వారిని చేర్చుకుంటాం. అయితే ఇతర మండలాలకు చెందిన వారిని మాత్రం చేర్చుకోం.

ప్రశ్న: విద్యాలయంలో సమస్యలేమైనా ఉన్నాయా?

జవాబు: విద్యాలయంలో ఆంగ్లం ఉపాధ్యాయురాలు పోస్టు ఖాళీగా ఉంది. ఫలితంగా విద్యార్థులకు కొంత వరకు నష్ట జరుగుతుంది.

ప్రశ్న: పదో తరగతిలో ఉత్తీర్ణ శాతం ఎలా ఉంది?

జవాబు: గత విద్యా సంవత్సరంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించాం. ఈ సారి వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాం.

ప్రశ్న: ఈ విద్యా సంవత్సరం ఉత్తీర్ణత కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: ఈ ఏడాది పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అయితే ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తే విద్యార్థులకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుంది.

– న్యాల్‌కల్(జహీరాబాద్)



హలో సాక్షి..

జోగిపేట: 84650 19333,
రాయికోడ్: 94923 01547,
మునిపల్లి: 99630 72547
పుల్‌కల్: 96666 91099,
వట్‌పల్లి: 9705022828,

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..



అందోలు మండలం తాలెల్మ గ్రామంలోని పాఠశాల వెనక ఉన్న కాలనీలోని రోడ్డు బురదమయంగా మారడంతో కనీసం కాలినడకన కూడా వెల్లలేని పరిస్థితి ఉంది. ఈ రోడ్డును సీసీ రోడ్డుగా మార్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

- పంపిన వారు: ఎండీ.ఖలీల్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

పొలంబాట బురదమయం

ఇబ్బందులు పడుతున్న రైతులు

జోగిపేట(అందోలు): నిత్యం రైతులు నడిచే రోడ్డు మరమ్మతులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో రైతులు ఇబ్బందులకు పడుతున్నారు. జోగిపేట శివారు నుంచి డాకూరు, ఎర్రారం, అన్నాసాగర్ శివారు వరకు ఉన్న భూముల్లోకి వెళ్లడానికి ఉన్న రోడ్డు అధ్వాన్నంగా ఉంది. వ్యవసాయ పనులు చేసుకునేందుకు రైతులు ఈ రోడ్డు వెంటే వెళ్లాల్సి ఉంటుంది. వర్షాకాలంలో ఈ రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా మారుతుంది. చిరు జల్లులు కురిస్తే చాలు రోడ్డంతా చిత్తడవుతుంది. కనీసం ద్విచక్రవాహనం నడిపేందుకు కూడా వీలు లేకుండా ఉంటుంది. వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లే కూలీలు బురదలో నుంచే వెళ్లాల్సి ఉంటుంది. పొలాలకు అవసరమయ్యే ఎరువుల బస్తాలను ద్విచక్రవాహనంపై తీసుకువెళ్లేందుకు రైతులు సాహసించలేకపోతున్నారు. ఎక్కడ బురదలో పడిపోతామేమోనన్న భయా పడుతున్నారు. ఎడ్ల బండ్లు కూడా బురదలో నుంచి అతి కష్టంగా వెళ్తున్నాయి. చాలా కాలంగా ఈ ప్రాంత రైతులు ఈ రోడ్డు మరమ్మతులను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. దీంతో పాటు మధ్యన ఉన్న రెండు కల్వర్టులను కూడా నిర్మించాల్సిన అవసరం ఉంది. చాలా కాలం క్రితం నిర్మించిన కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ ప్రాంతంలో సుమారుగా 200 నుంచి 300 ఎకరాల వరకు భూములు ఉన్నాయి. ఈ సారి సింగూరు జలాలు సేద్యానికి వదలడంతో పాటు, వర్షాలు కురవడం, 24 గంటల విద్యుత్ సరఫరాతో అన్ని భూములు సాగులోకి వచ్చాయి. ప్రతి రోజు మహిళలు, పురుషులు కూలీ పనులకు కాలినడకనే వెళ్తుంటారు. సుమారుగా మూడు నుంచి నాలుగు కిలో మీటర్ల రోడ్డును మెటలింగ్ చేసి, బీటీ రోడ్డుగా మారిస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది. 10 ఏళ్ల క్రితం ఈ రోడ్డును మెటలింగ్ చేసి వదిలిపెట్టారు. రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రకటిస్తున్న ప్రభుత్వం రైతులు తమ పొలాలకు వెళ్లే రహదారులను మాత్రం పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి.





బురదమయంగా మారిన రోడ్డు

ఎడ్లబండ్లు కూడా వెళ్లడం లేదు..



ఈ రోడ్డు వెంట ఎడ్ల బండ్లను కూడా కష్టంగా తీసకువెళ్తున్నాం. రోడ్డులో కొన్ని చోట్ల బురద ఎక్కువగా ఉండడంతో పశువులు కూడా ముందుకు వెళ్లకుండా ఇబ్బంది పెడుతున్నాయి. పలుసార్లు బురదలో చిక్కుకున్న సందర్భాలు ఉన్నాయి. పొలాలకు ఏమైనా వ్యవసాయ పనిముట్లు తీసుకువెళ్లాలన్నా ఇబ్బందిగానే ఉంది. చాలా సంవత్సరాలుగా ఈ రోడ్డును ఎవరూ పట్టించుకోవడంలేదు. అధికారులు పొలాలకు వెళ్లే ఈరోడ్డును మరమ్మతులు చేయాలి.

– రాజు, రైతు

రోడ్డు అధ్వానంగా ఉంది..



ప్రతి రోజు వర్షాకాలంలో బురదలో నుంచే పొలాలకు వెళ్తున్నాము. వర్షం కురిస్తే చాలు బురదగా మారిపోతుంది. చాలా సార్లు వృద్ధులు అదుపుతప్పి పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. సైకిల్‌మోటార్లపై వెళ్లేవారు కూడా ఎరువుల సంచులు తీసుకువెళ్తూ పడిపోయారు. ఈ రెండు మూడు గ్రామాల శివారుల్లో భూములు ఉన్నాయి. ఇతర ప్రాంతాల నుంచి కూలీలను ఆటోలలో తీసుకువెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడుతుండడంతో ఈ ప్రాంతానికి కూలీలు రావడానికి కూడా ఇష్టపడడంలేదు.

– రామకిష్టయ్య, రైతు

న్యూస్ బాక్స్

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా మాణయ్య

12వ సారి ఎన్నిక



మాణయ్యను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

జోగిపేట(అందోల్): అందోల్ మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా 12వ సారి ఏ.మాణయ్య ఎన్నికయ్యారు.అందోల్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషాపండితుడిగా పనిచేస్తున్నారు. 1993 నుంచి 2017వరకు అధ్యక్షుడిగా ఎన్నికవుతు ఉన్నారు. ఈ ఎన్నికల అధికారిగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు లక్ష్మన్ వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శిగా ఎస్.నరోత్తమ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్.రామానుజం, బి.రాజమల్లు, మహిళా ఉపాధ్యాక్షులుగా జీ.శకుంతల, కార్యదర్శులుగా పి.సుభాష్, ఎండీ.మజీద్, మహిళా కార్యదర్శిగా అమృత, ఉపాధ్యాక్షులుగా ఎం.శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి, పీఆర్టీయూ పత్రిక సంపాదకులు సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింలు, రాజ్‌కుమార్ పటేల్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం



చెక్కును పంపిణీ చేస్తున్న సాయికుమార్

మునిపల్లి(అందోల్): సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం లాంటిదని టీఆర్‌ఎస్ యువత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైతరి సాయికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దలోడి గ్రామానికి చెందిన టి.విద్యాసాగర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డు లేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వివిధ రకాల చికిత్సలను నిర్వహించుకునే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో తాటిపల్లి ఉపసర్పంచ్ అంజయ్య, పరమేశ్వర్, సుధాకర్, ప్రేమనందన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఖిలాఫత్ దివస్ వాల్‌పోస్టర్ విడుదల



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

వట్‌పల్లి(అందోల్): కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేయాలని కోరుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న సామూహిక సెలవుకు సంభందించిన ఖిలాఫత్ దివాస్ వాల్‌పోస్టర్‌ను ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంగళవారం మండల వనరుల కేంద్ర ఆవరణలో విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ నుంచి అమలులోకి వచ్చిన నూతన పెన్షన్ విధానం ప్రభుత్వ ఉద్యోగలకు శాపంగా మారిందన్నారు.ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాని డిమాండ్‌తో సెపెటంబర్1న ప్రభుత్వ ఉద్యోగులందరు సామూహిక సెలవు పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు ఖిలాఫత్ దివాస్‌లో పాల్గొనాలన్నారు.కార్యక్రమంలో టీజీహెచ్‌ఎంఏ జిల్లా కార్యదర్శి బాలయ్య, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాజర్, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, యూటీఎఫ్ మండల అద్యక్షులు శంకర్, సత్యనారాయణ, రాజలింగం, ప్రభు, రశీద్, మల్లేశం, పద్మాకర్, మహేందర్, కృష్ణ, మహేష్, సంపత్, అనిత, రజిత పాల్గొన్నారు.

భక్తుల ప్రత్యేక పూజలు

మునిపల్లి(అందోల్): జీవన్ముక్త మహారాజ్‌కు అంతారం గ్రామ సర్పంచ్ సిద్ధన్న పాటీల్ సతీసమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణం సందర్భంగా జీవన్ముక్త మహారాజ్ సంస్థానంలో గ్రామస్తులు సప్తహ భజన కార్యక్రమం నిర్వహించారు. భజన ముగింపు కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు భక్తులు విఠలేశ్వర, రుక్మాబాయి దేవతామూర్తలతో పాటు జీవన్ముక్త మహారాజ్‌కు ప్రత్యేక పూజాలు నిర్వహించారు.

లోకల్ వాయిస్

మంచినీటి సమస్య తీర్చండి



జోగిపేట(అందోల్): అందోల్ మండలం కిచ్చన్నపల్లి గ్రామంలో మంచినీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుళాయిల ద్వారా నీరు సక్రమంగా రాకపోవడంతో ప్రజలు బోరు బావుల వద్ద నుంచి తీసుకువస్తున్నారు. సత్యసాయి మంచినీటి పథకం సరఫరా కాకపోవడం వల్ల తాగునీటి ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు నీటి కోసం నానా తంటాలు పడుతున్నారు. బోరులో నీటి శాతం తక్కువ కావడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. గ్రామంలో మంచినీటి సరఫరాకు అధికారులు చర్యలు తీసుకోవాలి. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి.

– సంతోష్‌కుమార్, కిచ్చన్నపల్లి

వెండితెర

12 మన అందోల్ సాక్షి సంగారెడ్డి

బుధవారం | ఆగస్టు | 23 | 2017





ఫిదా:
మోహన్
11.30, 2.30, 6.30, 9.30
బాహుబలి-2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)
పటేల్ ఎస్ఐఆర్: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
నిన్ను కోరి: అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

నల్లబ్యాడ్జీలతో నిరసన



ఏడో వేతన సంఘం సిపారసుల అమలులో కేంద్ర ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాల మరియు సీఆర్ఎస్ఎం మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి కళాశాల ఆవరణలో నిరసన ప్రదర్శన చేపట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ.రావు వారికి సంఘీభావం ప్రకటిస్తూ యూజీసీ వేతన సవరణ ఇప్పటికే 20 నెలల ఆలస్యం జరిగిందని, ప్రభుత్వం కనీసం ఉపాధ్యాయ దినోత్సవం నాటికైనా సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వెంకటేశం, కే.శ్రీధర్, జే.మల్లిక, జే.నాగరాజు, ఎం.చంద్రకాంత్, సంతోష్, కరుణకుమారిలు పాల్గొన్నారు.

– జోగిపేట(అందోలు)

Zone Guide

నేడు పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నికలు



పుల్‌కల్(అందోల్): ప్రోగ్రెస్ టీచర్స్ యూనియన్ మండల కమిటీ ఎన్నికలను 23న సాయంత్రం 4 గంటలకు మండల పరిధిలోని శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించే మండల సమావేశ అనంతరం సాయంత్రం 4 గంటలకు నూతన కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు రాష్ట్ర నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు.

నేడు ఈజీఎస్ సమావేశం



రాయికోడ్(అందోల్): మండల కేంద్రం రాయికోడ్‌లోని ఎంపీపీ సమావేశ మందిరంలో బుధవారం ఈజీఎస్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఈజీఎస్ ఏపీవో విష్ణువర్ధన్ తెలిపారు. హరితహారం కార్యక్రమ నిర్వహణ, ఇప్పటి వరకు నాటిన మొక్కలు, గ్రామాల్లో లక్ష్యం మేర మొక్కలు నాటించడం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేస్తామన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించే సమావేశానికి అన్ని గ్రామ పంచాయతీల ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్‌లు హాజరు కావాలని సూచించారు.

బీజేవైఎం పట్టణ అధ్యక్షుడి ఎన్నిక



వెంకటరమణ

జోగిపేట(అందోలు): పట్టణ బీజేవైఎం అధ్యక్షుడిగా పల్లి వెంకటరమణను నియమిస్తున్నట్లు జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రభాకర్‌గౌడ్ ప్రటించారు. పట్టణంలో యువతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించి బీజేపీ వైపు తేవలన్నారు. పట్టణ అధ్యక్షుడిగా నియమించినందుకు బీజేపీ నాయకులు ప్రభాకర్‌గౌడ్, ప్రభాత్‌కుమార్, జగన్నాథంలతో పాటు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు.

శాంతియుతంగా జరుపుకొందాం



రాయికోడ్: సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ విశ్వనాథ్



మునిపల్లి: హాజరైన ప్రజా ప్రతినిధులు

రాయికోడ్(అందోల్): పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ విశ్వనాథ్ నిర్వాహకులకు సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఆయా గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గణేష్ నవరాత్రి వేడుకలు పూర్తి చేసుకోవాలన్నారు. నవరాత్రి వేడుకలు పూర్తయ్యేంత వరకు మండపాల్లో నిర్వాహకులు అందుబాటులో ఉండాలన్నారు. నిమజ్జన సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. మండపాలను ఏర్పాటు చేసే వారు ముందస్తు అనుమతి పొందాలన్నారు. నిర్ణిత సమయంలోపు గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు.విద్యుత్ ఏఈ నారాయణ, ఏఎస్ఐ బసవరాజు, కానిస్టేబుళ్లు సికిందర్, విక్రమ్ పాల్గొన్నారు.

మునిపల్లిలో...

మునిపల్లి(అందోల్): వినాయక చవితి, బక్రీద్ పండుగలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని కొండాపూర్, మునిపల్లి సీఐ రఘు కోరారు. మంగళవారం మండలంలోని బుదేరాలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలతో బుదేరా ఎస్ఐ కోటేశ్వర్‌రావు అధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు కమిటీ ఏర్పాటు చేసుకుని వారి పేర్లు, ఫోన్‌నంబర్లను పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాలన్నారు.

సర్వేతో సమస్యలు పరిష్కారం

వట్‌పల్లి(అందోల్): రెవెన్యూ సర్వేతో సమస్యలు పరిష్కరించబడుతాయని సీనియర్ అసిస్టెంట్ అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని పోతులబోగుడ, మర్వెల్లి గ్రామాల్లో చేపట్టిన ఎల్ఆర్‌ఫ్రీ సర్వేను మంగళవారం ఆయన పరిశీలించారు.

చెన్నమల్లికార్జున స్వామి జన్మదిన వేడుకలు



స్వామివారికి తులాభారం నిర్వహిస్తున్న భక్తులు

రాయికోడ్(అందోల్): మండలంలోని ఇందూర్ గ్రామంలో శ్రీ చెన్నమల్లికార్జున స్వామి వారి 41వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా స్వామివారికి తులాభారం నిర్వహించారు. ధ్వజారోహణ కార్యక్రమం, డోలారోహణం కనులపండువగా నిర్వహించారు. చెన్నమల్లికార్జున స్వామి మాట్లాడారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సిద్దప్ప పాటిల్, ఎస్ఐ విశ్వనాథ్, ఏఎస్ఐ బసవరాజు, మాజీ ఏఎంసీ చైర్మెన్ మహంకాళీ, నాయకులు మాణిక్యం, పర్వారెడ్డి, నర్సింలు, నిర్వాహకులు మల్లప్ప భక్తులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల పనుల పరిశీలన

రాయికోడ్(అందోల్): మండలంలోని కర్చల్ ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను మంగళవారం ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ విష్ణువర్ధన్ పరిశీలించారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

పుల్‌కల్(అందోల్):

మండల స్థాయి స్కూల్ గేమ్ పోటీలలో పాల్గొనేందుకు గాను అండర్-14, అండర్- 17 విభాగాలలో సింగూర్ గురుకుల పాఠశాల అవరణలో క్రీడాకారుల ఎంపిక జరిగింది. స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు జాకీర్ హుసేన్, ప్రిన్సిపాల్ రమణయ్య, పీడీ మచ్చేందర్‌తో పాటు అయా పాఠశాలల పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో ఎంపిక అయిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ తెలిపారు. అండర్-17 ఖోఖో బాలుర విభాగంలో కాశీభూపాల్, ప్రశాంత్, శ్రీనాథ్,బాబు, ప్రేమ్‌దాస్, మహేష్, శరత్‌కుమార్, శ్రీకాంత్, హరి, శేఖర్, సందీప్‌కుమార్, భరత్, శ్రావన్ లు ఎంపికై నారు. అండర్-14 ఖోఖో బాలుర విభాగంలో అభిలాష్, మహేష్, అభిషేక్, రామరాజ్‌రాథోడ్, బాస్కర్, నికిల్‌కుమార్, సాయితరున్, నిథిన్, వాసీంపాషా, భరత్, సాయిరామ్, యష్వత్, రంజీత్, శ్రీశైలంయాదవ్, అరవీంద్, మహేష్, బాలిక విభాగం అండర్-17 ఖోఖోలో నేహ, దీపిక, శిరీష, ప్రవళిక, సనాభీ, శ్రుతి, వినోద, గీతా, రజినీ, దివ్యజ్యోతి, మానస, అనుషా ఎంపికై నారు. వాలిబాల్ అండర్ -17 బాలుర విభాగంలో మోహన్, రంజీత్‌కుమార్, హరిదాస్, ప్రమోద్, సురేష్, పరుశరామ్, నీలేస్, వంశీ, అప్రోజ్, ప్రశాంత్, డెవిడ్, వేణుమాదవ్ వాలిబాల్ బాలుర అండర్-14 రాబిట్, క్రిష్ణ, కిష్ట, కిషోర్, మానిఖ్యం, విక్రమ్, అరవింద్, విజయ్, సునిల్, రజినికాంత్, రామేష్, నవీన్, నరేష్ లు ఎంపికైనారు.కబాడ్డి అండర్ -17 బాలుర విభాగంలో రాబిట్, శ్రీక్రిష్ణ, రాకేష్, సతీష్, సిద్దు, సురేష్‌కుమార్, ఉదయ్‌కిరన్, శ్రీధర్, సాయికుమార్, అభిషేక్, జాన్, రాజ్‌వంశీ కబాడ్డి అండర్-14లో ప్రవీన్, మహేష్, మల్లీకార్జున్, వంశీయాదవ్, వికాస్, వినీత్‌కుమార్, దుర్గప్రసాద్, మోహన్, సాయికుమార్, రామేష్, సందీప్ ఎంపికై యారు. ఎంపికైన వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

ఇంటర్వ్యూ





పద్మావతి
అంశం: సంక్షేమ పథకాలు
తహసీల్దార్, మునిపల్లి

సాక్షి: మండలంలో మొత్తం ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి?
తహసీల్దార్: 10,983 కార్డులు ఉన్నాయి.
సాక్షి: మండలంలో ఆహారభద్రత కార్డులు ఎన్ని ఉన్నాయి?
తహసీల్దార్: 10,211 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డు లున్నాయి.
సాక్షి: అంత్యోదయ కార్డులు ఎంత మందికి ఉన్నాయి?
తహసీల్దార్: 772 మందికి అంత్యోదయ కార్డులున్నాయి.
సాక్షి: మండలంలో పౌర సరఫరాల దుకాణాలు ఎన్ని ఉన్నాయి?
తహసీల్దార్: 32 షాపులున్నాయి.
సాక్షి: కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల పరిస్థితి ఎంటి?
తహసీల్దార్: కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు పంపిస్తున్నాం.
సాక్షి: లబ్ధిదారులకు ఏ ఏ సరుకులు పంపిణీ చేస్తున్నారు?
తహసీల్దార్: ప్రస్తుతం బియ్యం, కిరోసిన్‌ను పంపిణీ చేస్తున్నాం.

– మునిపల్లి(అందోల్)

హలో సాక్షి..

నారాయణఖేడ్ : 90101 44464,
కల్హేర్: 9440776920,
కంగ్టి: 9949849058,
మనూరు: 9951186858
సిర్గాపూర్: 8500054745

సాక్షి సంగారెడ్డి

బుధవారం | ఆగస్టు | 23 | 2017



తాగు నీటి పైపుల మీదుగా మురుగు నీరు



పట్టణంలోని జర్నలిస్టు కాలనీలోని మంచినీటి పైప్‌లైన్ల వాల్వ్‌ల మీదుగా మురుగు నీరు పారుతోంది. దీంతో తాగు నీరు కలుషితమై వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి మురుగునీటిని మళ్లించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

–నారాయణఖేడ్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

న్యూస్ బాక్స్

నూతన జిల్లాల ప్రకారం ఉద్యోగాల భర్తీ చేపట్టాలి

నారాయణఖేడ్: నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాల ప్రకారం ఉద్యోగాల భర్తీ చేపట్టాలని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టీఎన్‌ఎస్‌ఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో నూతనంగా జిల్లాలు ఏర్పడి దాదాపు 10 నెలలు అయినా ఉద్యోగాలను పాత జిల్లాల ప్రకారం భర్తీ చేయాలనే ప్రభుత్వ ఆలోచన విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో ఎంతోమంది నిరుద్యోగులు అన్యాయానికి గురవుతున్నారన్నారు. నామినేటెడ్ పదవులకోసం జిల్లాలను ప్రభుత్వం విభజించినట్లు ఉందని ఆరోపించారు. నూతన జిల్లాల ప్రకారమే డిఎస్సీ వేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాణిక్‌రెడ్డి, విఠల్, రామకృష్ణ, నర్సింహ్మారెడ్డి, రాకేష్ పాల్గొన్నారు.

మూడో విడత రెవెన్యూ సర్వే



కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని మార్డిలో మంగళవారం మూడో విడత సమగ్ర రెవెన్యూ సర్వే ప్రారంభించారు. కలెక్టర్ మాణిక్కరాజు కణ్ణన్ ఆదేశాల మేరకు తహసీల్దార్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. గిర్దావర్ ఎండీ. ఖాలీద్, వీఆర్వోలు ఇంటింటా తిరిగి సర్వే చేశారు. రైతుల నుంచి పట్టమార్పు, డబుల్ ఖాత, ఇతర సమస్యలపై అభ్యంతరాలు స్వీకరించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కృష్టారెడ్డి, నాయకులు రాంసింగ్, ఎస్.జనార్ధన్, మశ్చేందర్, వీఆర్వోలు చెతక్, లాలయ్య పాల్గొన్నారు.

సూపర్‌గా రైతు బజార్



ప్రారంభ ద్వారం, పక్కన నిర్మించిన షెడ్లు



అందంగా నిర్మించిన షెడ్లు

- నిర్మాణం పూర్తయిన రైతు బజార్
- రూ. కోటితో అన్ని హంగులతో నిర్మించిన ప్రభుత్వం
- ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి హరీశ్
- హర్షం వ్యక్తం చేస్తున్న చిరు వ్యాపారులు

నారాయణఖేడ్:

పట్టణంలో పొట్టకూటి కోసం రోడ్ల పక్కన ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ కూరగాయలు అమ్ముతూ జీవనం సాగించే రైతుల, చిరు వ్యాపారుల కష్టాలు తీరనున్నాయి. ఉప ఎన్నికల సమయంలో మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన హామీమేరకు రూ.1కోటి వ్యయంతో చేపట్టిన రైతు బజార్ నిర్మాణం పూర్తయింది. ఉప ఎన్నికల సమయంలో రోడ్ల పక్కన, పశులు సంచారం నడుమ కూరగాయలు అమ్ముతూ అవస్థలు పడుతున్న రైతుల పరిస్థితిని స్వయంగా చూసి చలించిన మంత్రి అన్ని హంగులతో పట్టణంలో రైతు బజార్‌ను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల అనంతరం రైతుబజార్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఇందుకు పట్టణ నడిబొడ్డున ఉన్న పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో స్థలాన్ని కేటాయించారు. అనంతరం పనులు కొంత నత్తనడకన నడిచినా పలు మార్లు పర్యటన సందర్భంగా పనులను పరిశీలించిన మంత్రి వేగవంతం చేయాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సైతం ప్రత్యేక చొరవ తీసుకొని నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు.

100 షెడ్ల నిర్మాణం..

రైతు బజార్‌లో నాలుగు వరసల్లో 100 షెడ్లను నిర్మించారు. రైతులు నేరుగా వచ్చి షెడ్లలో ఎలాంటి రుసుము లేకుండా తమ కూరగాయలను విక్రయించుకొనే వీలుంది. రైతు బజార్ వెలుపల నిర్మించిన షెట్టర్లను వేలం ద్వారా వ్యాపారులకు అద్దెకు ఇవ్వనున్నారు. ప్రత్యేకంగా మరుగుదొడ్ల నిర్మాణం సైతం చేపట్టారు. అందంగా నిర్మించిన రైతుబజార్‌ను, పూలచెట్లతో అలంకరించడంతో చూపరులను ఆకర్శిస్తోంది. రాజీవ్ చౌరస్తాలో ఇతర కూరగాయల దుఖాణాలు వేటిని ఉంచకుండా అన్నింటినీ ఇక్కడికే మార్చాలని రైతులు, చిరు వ్యాపారులు కోరుతున్నారు. పెద్ద వ్యాపారులు చౌరస్తాలోనే దుఖాణాలు ఏర్పాటు చేసుకుంటే రైతుబజార్‌కు కొనుగోళ్లకు జనం తక్కువగా వస్తారని, దీంతో తమ వ్యాపారం దెబ్బతింటుందని రైతులు, విక్రయ దారులు చెబుతున్నారు. చేపలు, మేక, కోడి మాంసం విక్రయించే దుఖాణాలను కూడా ఇక్కడికే మార్చాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం రాజీవ్‌చౌక్‌లోని ప్రధాన రోడ్డుపై మాంసం దుఖాణాలు ఉండడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు.

భారీగా చిరు వ్యాపారులు..

పట్టణంలో కూరగాయల వ్యాపారంపై పదుల సంఖ్యలో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. కూరగాయలను అమ్ముకొని జీవనం సాగించే రైతులు సైతం అనేక మంది ఉన్నారు. కొందరు తమ చేలల్లోని కూరగాయలు విక్రయానికి తేగా మరికొందరు స్థానకంగానే కొని విక్రయిస్తుంటారు. ఖేడ్ పట్టణంతోపాటు, మన్సుర్‌పూర్, చాంద్‌ఖాన్‌పల్లి, కొండాపూర్, హుక్రాన, అబ్బెంద, ర్యాకల్, తుర్కాపల్లి, జూకల్, వెంకటాపూర్, లింగాపూర్, అంత్వార్, సత్తెగామ, రుద్రార్, పైడిపల్లి, బాణాపూర్, జుజాల్‌పూర్, పంచగామ, పిప్రి, మనూరు, తిమ్మాపూర్ తదితర గ్రామాల నుంచి రైతులు కూరగాయలను ఖేడ్‌కు తీసుకు వస్తుంటారు. కొందరు అమ్ముకొనేందుకు వసతిలేకపోవడంతో దుఖాణాల్లోని వ్యాపారులకు ఏదో ఓ ధరకు అమ్ముకొని వెళ్తుంటారు. రైతుబజార్ నిర్మాణంతో రైతులే స్వయంగా తమ కూరగాయలను అమ్ముకునే వీలుంది. మధ్యవర్తులు బెడద తగ్గి ప్రజలు సైతం తక్కువ ధరకు కూరగాయలు పొందే అవకాశం ఉంది.

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- అంగన్‌వాడీ సిబ్బందికి సీడీపీఓ బ్రహ్మాజీ హెచ్చరిక
- పలు కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

సాక్షి ఎఫెక్ట్..



జూకల్ తండా అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సీడీపీఓ బ్రహ్మాజీ

నారాయణఖేడ్: అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించని పక్షంలో కఠిన చర్యలు తప్పవని సీడీపీఓ బ్రాహ్మాజీ టీచర్లు, సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం సాక్షిలో 'అంతంత మాత్రంగా అంగన్‌వాడి' శీర్షికన వచ్చిన కథనానికి స్పందించిన సీడీపీఓ మండలంలోని జూకల్ తండాతోపాటు పలు అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రతీ కేంద్రాన్ని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాలన్నారు. కేంద్రాన్ని సమయానుకూలంగా తెరకున్నా, పిల్లలకు పౌష్టికాహారం అందించని పక్షంలో కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. నిత్యం గ్రామంలో తిరుగుతూ నిర్దేశిత వివరాలను సేకరించాలన్నారు. ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కేంద్రాలకు వంద శాతం పిల్లలు హాజరయ్యేలా చూడాలన్నారు. నిత్యం సూపర్‌వైజర్లు కేంద్రాలను తనిఖీ చేయడంతోపాటు, సక్రమంగా నడిచేలా చూడాలన్నారు.

లోకల్ వాయిస్

మరుగుదొడ్ల బిల్లులెప్పుడు?



నారాయణఖేడ్: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొమ్మని చెప్పిన అధికారులు తరువాత బిల్లులు చెల్లించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. బిల్లల కోసం ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకుంటలేరు. అధికారుల తీరు వల్లే అనేక మంది నిర్మించుకునేందుకు ముందుకు రావడంలేదు. కలెక్టర్ స్పందించి త్వరగా బిల్లులు అందేలా చూడాలి.

–అమృత్, నారాయణఖేడ్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఫిదా
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : గౌతమ్‌నంద
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
హంతకుడు
11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



నారాయణఖేడ్: పట్టణంలో పారిశుద్ధ్య పనులను రెండు రోజులుగా ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఇన్‌చార్జి సర్పంచ్ ఎం.ఎ నజీబ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పట్టణంలోని పలు వార్డుల్లోని మురుగు కాల్వల్లో పూడిక తీత పనులు చేపట్టారు. పూడుకుపోయిన మురుగును జేసీబీలతో తొలగించారు. నిత్యం ఓ వార్డు చొప్పున పట్టణంలోని అన్ని వార్డులు, వీధుల్లో మురుగు కాల్వలను శుభ్రం చేస్తామని ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్ తెలిపారు.

ఒంటికాలిపై డాక్ ఉద్యోగుల నిరసన

నారాయణఖేడ్: తమ మాండ్లను తీర్చాలని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ పిలుపుమేరకు ఆందోళన చేస్తున్న పోస్టల్‌శాఖ డాక్ ఉద్యోగులు మంగళవారం ఒంటికాలిపై నిరసన వ్యక్తం చేశారు. స్థానిక పోస్టల్ కార్యాలయం ఎదుట వీరు ఏడు రోజులుగా నిరసన చేస్తున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు శిరోమణి, నర్సారెడ్డి మాట్లాడుతూ..తమకు 8గంటల పనివిధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులందరికీ పింఛన్ సదుపాయం కల్పించాలన్నారు. కమలేశ్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో సంఘం నాయకులు దానెల్, నాగయ్య, అశోక్‌కుమార్, సంగమేశ్వర్‌రెడ్డి, వినాయక్‌రావు పాల్గొన్నారు.

రోడ్లపై సామగ్రి తొలగింపు

నారాయణఖేడ్: పట్టణంలోని ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన సామగ్రిని ఎస్‌ఐ నరేందర్ ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది తొలగించారు. పాదాచారులకు ఇబ్బంది కలిగేలా ఎవరైనా రోడ్లపై వ్యాపార సామాగ్రిని ఉంచితే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ హెచ్చరించారు.



పొలాల అమావాస్య..

మండలంలోని ఖాజాపూర్, కద్పల్‌లో మంగళవారం పొలాల అమావాస్యను ఘనంగా నిర్వహించారు. ఇళ్లల్లో పిండి వంటలు చేసి పంటలు బాగా పండాలని దేవుళ్లకి పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం డప్పు చప్పుళ్ల నడుమ అందంగా అలంకరించిన ఎద్దులను హనుమాన్ ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు.
-సిర్గాపూర్(నారాయణఖేడ్)

మట్టి విగ్రహాలతో పర్యావరణానికి మేలు

నారాయణఖేడ్: మండలంలోని ర్యాకల్ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటుపై యూత్‌ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. విద్యార్థులకు మట్టి విగ్రహాలను తయారు చేయడం గురించి వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలన్నారు. మట్టి విగ్రహాలను వాడితే పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లదని వివరించారు.

కల్హేర్(నారాయణఖేడ్): వినాయక నవరాత్రుల నేపథ్యంలో మట్టి గణపతులు తయారు చేసి ప్రతిష్ఠించాలని విద్యార్థులు ప్రతినబూనారు. మంగళవారం కల్హేర్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మట్టి గణపతుల తయారిపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మట్టితో గణపతి విగ్రహలు తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించారు. ప్రతి ఇంట మట్టి వినాయక విగ్రహలు ప్రతిష్ఠించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నర్సింహారెడ్డి, ఉపాధ్యయులు రాజయ్య, మోహన్, శ్యామ్, అశోక్‌రెడ్డి, మశ్చేందర్, రవి, కవిత పాల్గొన్నారు.

కంగ్టి(నారాయణఖేడ్): మట్టి గణపతిని పూజించి పర్యవరణాన్ని కాపాడాలని తెలంగాణ జాగృతి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని తడ్కల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. జాగృతి సమితి యూత్ మండల కన్వీనర్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ..ప్రతీ ఒక్కరూ మట్టి గణపతిని పూజించాలని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు.

సిర్గాపూర్(నారాయణఖేడ్): మట్టి గణపతి విగ్రహాలతో పర్యావరణానికి ఎటువంటి హాని జరగదని యూత్ ఫర్ సేవా స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి నర్సింలు అన్నారు. మండలంలోని కద్పల్ జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాల తయారీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు పరమేశ్వర్, ఉపాధ్యాయులు రాజ్‌దాస్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



కల్హేర్: మట్టి విగ్రహాల తయారీని వివరిస్తున్న సభ్యులు



కంగ్టి: జాగృతి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



రైతుబజార్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: పట్టణంలో రూ. కోటి వ్యయంతో చేపట్టిన రైతుబజార్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట టీఆర్ఎస్ నాయకులు పార్శెట్టి సంగప్ప, నారాయణ, సిద్దు పాల్గొన్నారు.

ముగిసిన శ్రావణ మాసం పూజలు

మనూరు(నారాయణఖేడ్): నెల రోజులుగా గ్రామాల్లోని ఆలయాల్లో నిర్వహించిన శ్రావణ మాస పూజాదికార్యక్రమాలు మంగళవారం ముగిశాయి. చివరిరోజు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. దేవాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు. మాయికోడ్ వీరభద్ర ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Zone Guide

28న కలెక్టరేట్ ఎదుట కేజీబీవీ ఉపాధ్యాయుల ధర్నా

నారాయణఖేడ్: కేజీబీవీలో పనిచేస్తున్న టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 28న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాశీనాథ్‌జాదవ్ తెలిపారు. ధర్నాకు కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండలంలోని జూకల్ శివారులోని కేజీబీవీలో టీచర్లతో కలిసి ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. కేజీబీవీపీ టీచర్లకు 10వ పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. విద్యాశాఖలోని మహిళా ఉపాధ్యాయులకు వర్తించే సెలవులు అన్నీ వర్తింపచేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నరేష్, నాయకులు విజయ్‌కుమార్, విఠల్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం

సిర్గాపూర్(నారాయణఖేడ్): సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పరిగణించాలని తెలంగాణ నూతన పెన్షన్ ఉద్యోగులు తీర్మానించారు. మంగళవారం కద్పల్‌లోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న సాముహిక సెలవు కోరుతూ ప్రధానోపాధ్యాయులకు సెలవుపత్రం అందించారు. అనంతరం మండల టీఎస్‌సీపీఎస్ఈఏ మండలాధ్యక్షుడు సీహెచ్ రాములు మాట్లాడుతూ..ప్రభుత్వం నూతన పెన్షన్ విధానం తీసుకొచ్చి ప్రభుత్వోద్యోగులను ఇబ్బందికి గురిచేస్తుందన్నారు. వెంటనే పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యాయులు ధర్మేంధర్, మల్లికార్జున్, ధూమనాయక్, సూర్యానాయక్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

నాగారం శ్రీనివాస్
అంశం : త్రీ ఆర్ విధానం
ఎంఈఓ, మనూరు



ప్రశ్న: ఇటీవలే పాఠశాలల్లో త్రీ ఆర్ఆర్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. త్రీ ఆర్ఆర్ అంటే ఏమిటి?

జవాబు: త్రీఆర్ఆర్ అంటే చదవడం, రాయడం, నేర్పడం వంటి అంశాలను విద్యార్థులకు అలవాటు చెయ్యాల్సి ఉంటుంది.

ప్రశ్న: వీటిద్వారా ఏయో అంశాలను బోధిస్తారు?

జవాబు: వీటిద్వారా విద్యార్థులకు గణితంలోని కూడికలు, తీసివేతలు, గుణకారాలు, త్రికోణమితి వంటి అంశాలను నేర్పిస్తాం.

ప్రశ్న: సంబందిత ప్రోగ్రాంను ఏయో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తారు?

జవాబు: సంబందిత ప్రోగ్రాం 3వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు రోజువారిగా ప్రత్యేక గ్రూప్‌లను చేసి బోధిస్తాం.

ప్రశ్న: కార్యక్రమం నిరంతరంగా కొసాగుతుందా?

జవాబు: కాదు, పాఠశాల ప్రారంభం నుంచి 60 రోజుల పాటు జరుగుతుంది.

ప్రశ్న: కార్యక్రమంతో కలుగుతున్న ప్రయోజనాలు?

జవాబు: ఉపాధ్యాయులకు వెనుకబడిన విద్యార్థుల గురించి అవగాహన కలిగి, వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచే అవకాశం ఉంటుంది.

-మనూరు(నారాయణఖేడ్)

హలో సాక్షి..

పటాన్‌చెరు : 9550408956
పటాన్‌చెరుటౌన్: 7207725678
జిన్నారం: 9966540811
రామచంద్రాపురం: 9348222999

సాక్షి మన పటాన్‌చెరు
సంగారెడ్డి
బుధవారం | ఆగస్టు | 23 | 2017





పటాన్‌చెరు పట్టణంలోని నవపాన్ సమీపంలో వర్షపు నీరు పోయేందుకు రోడ్డుకు ఇరువైపుల ఏర్పాటు చేసిన కాలవలో డ్రైనేజీ నీరు పొంగి రోడ్డుపై పారుతోంది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

రోడ్డు గతుకులమయం

- అధ్వానంగా బొల్లారం రోడ్డు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు, ప్రజలు
- త్వరగా పనులు పూర్తి చేయాలని వినతి

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని గడ్డపోతారం గ్రామ నుంచి బొల్లారానికి వెళ్లే సుమారు 10కిలోమీటర్ల రోడ్డు అధ్వానంగా మారింది. ఏళ్ల కాలం నుంచి ఈ రోడ్డును బాగు చేసేందుకు ప్రభుత్వాలు ముందుకు రాలేదు. రెండు నెలల క్రితం డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు గాను మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేసినా, ఇంకా రోడ్డు పనులు నామమాత్రంగా చేపడుతున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిన్నారం మండలంలోనిదాదాపు అన్ని గ్రామాలను కలుపుతూ డబుల్ రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. కేవలం జిన్నారం నుంచి గడ్డపోతారం, ఖాజీపల్లి గ్రామాల మీదుగా బొల్లారం వరకు ఉన్న రోడ్డు మాత్రమే డబుల్ కాలేదు. దీంతో మంత్రి హరీశ్‌రావు చొరవతో సుమారు రూ.12కోట్ల సీఆర్‌ఎఫ్ నిధులతో డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు



బొల్లారం రోడ్డు

చేపట్టేందుకు రెండు నెలల క్రితమే శంకుస్థాపన కూడా చేశారు. అప్పటి నుంచి నేటి వరకు కేవలం బొల్లారంలో మాత్రమే సీసీ రోడ్డు పనులను నామమాత్రంగా జరుపుతున్నారు. జిన్నారం మండలంలోనే అతి పెద్ద మేజర్ పంచాయతీగా బొల్లారం ఉంది. బొల్లారంలో సుమారు 30వేల వరకు జనాభా ఉంది. బొల్లారం నుంచి ప్రతినిత్యం వివిధ పనులపై మండల కేంద్రమైన జిన్నారానికి ప్రజలు, ఆయాశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు జిన్నారంకు వస్తుంటారు. రోడ్డు బాగా లేక పోవటంతో జిన్నారానికి వచ్చేందుకు ప్రజలు ఇష్టపడటం లేదు. రోడ్డు బాగాలేక పోవటంతో పాటు సరైన సమయంలో బస్సు సదుపాయం కూడా లేకపోవటంతో బొల్లారం ప్రజలు మండల కేంద్రానికి ఇష్టపడటం లేదు. దీంతో వారి పనులు కూడా పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు వారి కార్లల్లో జిన్నారానికి వివిధ పనులపై వచ్చి వెళ్తుంటారు. కాని ప్రజల కష్టాలను మాత్రం పట్టించుకోవటం లేదు. ప్రస్తుతం ఈ రహదారి గుంతల మయంగామారింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పనులు త్వరగా చేపట్టాలి



గడ్డపోతారం నుంచి బొల్లారానికి వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది. రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయించేలా చర్యలు చేపట్టాలి.

–ఎంపీ ఆశోక్, మాజీ సర్పంచ్, గడ్డపోతారం

ఇబ్బందులు రానీయం

బొల్లారంలో ప్రస్తుతం సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా గడ్డపోతారం నుంచి బొల్లారం వరకు రోడ్డుపై గుంతలను చదును చేసేలా చ ర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇ బ్బందులు లేకుండా చూడటంతో పాటు, రోడ్డు పనులను కూడా త్వ రగా పూర్తి చేసేలా చర్యలు చేపడుతాం.

–రామకృష్ణ, ఎన్‌హెచ్ జేఈ

న్యూస్ బాక్స్

నాటిన మొక్కలను సంరక్షించాలి



పటాన్‌చెరు:నాటిన ప్రతి మొక్కను రక్షించేలా ప్రజలు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పాశమైలారం పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమల యజమానులు హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. పారిశ్రామిక వాడలో సుమారు 200ల వరకు మొక్కలను నాటారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

పటాన్‌చెరు:పట్టణానికి చెందిన బాషయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.27వేల చెక్కును ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి బాధితునికి అందించారు.

ఎస్సీ సెల్ కొత్త కమిటీ

పటాన్‌చెరు టౌన్ : పట్టణంలోని ముదిరాజ్ భవనంలో మంగళవారం ఎస్సీ సెల్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ శంకర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు హనుమంత్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఎస్సీ సెల్ కొత్త కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా వైస్ చైర్మన్ గా యాదగిరిని ,పటాన్ చెరు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వేణు గోపాల్‌ను, కన్వీనర్‌గా పీటర్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సామయ్య,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు):దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దోమల వల్ల విషజ్వరాలు సోకే ప్రమాదం ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని పారిశుద్ధ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

జిన్నారం(పటాన్‌చెరు):వినాయక చవితితో పాటు అన్ని పండుగలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని జిన్నారం సీఐ వెంకటేశ్ సూచించారు. వినాయక చవితి సందర్భంగా మంగళవారం జిన్నారంలోని పోలీస్ స్టేషన్‌లో పీస్‌కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వినాయక విగ్రహాలనుఏర్పాటు చేస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలను ఉత్సవ కమిటీ నిర్వాహకులకు, సర్పంచ్‌లకు వివరించారు. ఆయన మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటుకు అన్ని రకాల అనుమతులు తప్పకతీసుకోవాలన్నారు. డీజేను ఉపయోగిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవన్నారు. మద్యసేవించి ఉత్సవాల్లో పాల్గొనవద్దని సూచించారు. ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు, యువజన సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.



పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్

రాయసముద్రం చెరువును అభివృద్ధి చేయాలి

రామచంద్రాపురం: పట్టణంలోని రాయసముద్రం చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి పర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణ అధ్యక్షులు కరికె చంద్రయ్య ఆధ్వర్యంలో ఉప కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోదావరిఅంజిరెడ్డి మాట్లాడుతూ పదేళ్లుగా రాయసముద్రం చెరువును అభివృద్ధి పర్చుతామని పాలకులు హామీలు ఇస్తున్నారే తప్ప నెరవేర్చిన పాపాన పోవడంలేదన్నారు. కొన్ని నెలల క్రితం మంత్రి హరీశ్‌రావు రాయసముద్రం చెరువును సందర్శించి అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు నిధులు మంజూరైన పాపాన పోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు పూర్తిగా కలుషితమయం కావడంతో మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారన్నారు. టీఆర్‌ఎస్ నాయకులు హామీలు ఇవ్వడమే తప్ప అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారన్నారు. చెరువు కట్టపై గతంలో సిమెంట్ రోడ్డు వేశారని అది పూర్తిగా ధ్వంసమైందని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తుందన్నారు. వెంటనే రాయసముద్రం చెరువును అభివృద్ధి పర్చాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. నర్సింలు, నందారెడ్డి, గీత, అన్నపూర్ణ, రాగం భిక్షపతి, మల్లేశ్, మురళీకృష్ణ, పద్మావతి, రవినాయక్ ఉన్నారు.



ఉప కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

లోకల్ వాయిస్

రహదారులు బాగుచేయాలి



పటాన్‌చెరు టౌన్:పట్టణంలోని అన్ని వార్డుల్లో రహదారులు దెబ్బతిన్నాయి. రాకపోకలకు చాలా కష్టంగా ఉంది.సీసీ రోడ్లపై గుంతలు పడ్డాయి.వాహనాలపై వెళ్లిన సందర్భాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి.ఇప్పటికైన అధికారులు నిధులు మంజూరు చేసి రోడ్లను బాగుచేయాలి.

–రమేష్, స్థానికుడు



వెండితెర



లై:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక:
వెంకటేశ్వర 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00

జయ జానకి నాయక:
సంగీత(రామచంద్రాపురం)

ఫిదా:
జ్యోతి 70ఎం.ఎం.

జయ జానకి నాయక:
జ్యోతి(బొల్లారం)

న్యూస్ బాక్స్

వెంకట్‌రాంరెడ్డికి నివాళి



జిన్నారం(పటాన్‌చెరు):కొత్వాల్‌రావ్ బహదూర్ వెంకట్‌రాంరెడ్డి జయంతిని గుమ్మడిదల గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వెంకట్‌రాంరెడ్డి చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని వెంకట్‌రాంరెడ్డి సేవలను రెడ్డి సంఘం నాయకులకు వివరించారు. సర్పంచ్ ఇందెల సురేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన



రామచంద్రాపురం(పటాన్‌చెరు):రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఆయన పర్యటించారు. ఈసందర్భంగా వర్షపునీరు వెళ్లే నాలాను పరిశీలించారు. వార్డు సభ్యులు ఉన్నారు.

చిన్నారులకు రుబెల్లా టీకాలు

జిన్నారం(పటాన్‌చెరు):మండలంలోని బొల్లారంలో గల ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలను స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మంగళవారం అందించారు.

కానుకుంటలో..

గుమ్మడిదల మండలంలోని కానుకుంటలోని అంగన్‌వాడీ కేంద్రంలో వైద్య సిబ్బంది చిన్నారులకు తట్టు, రుబెల్లా టీకాలను వేయించారు.



ప్రమాదకర గుంత

పటాన్‌చెరు పట్టణంలో పోలీసు స్టేషన్ నుంచి మార్కెట్‌కు వెళ్లే దారి ప్రమాదకరంగా మారింది. వారంరోజుల కింద పైపులైన్ లీకేజీని సరిచేసేందుకు గుంత తవ్వారు. ఆ గుంతను పూడ్చకపోవడంతో తరచూ వాహనాలు గుంతలో దిగబడుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. -పటాన్‌చెరు టౌన్

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

పటాన్‌చెరు టౌన్ :గణేష్ ఉత్సవాలు ప్రశాంతగా జరుపుకోవాలని డీఎస్పీ సీతారామ్ సూచించారు.మంగళవారం బీడీఎల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. మండపాలు, నిమజ్జన, శోభాయాత్రల వద్ద నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలన్నారు.గణేష్ నిమజ్జన సమయంలో డీజే అనుమతి లేదన్నారు.మండపాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు.

పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో..

స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణంలో సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ సీతారామ్ విచ్చేశారు. సీఐ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ సీతారామ్

శాంతి భద్రతలకు సహకరించాలన్నారు. వినాయక చవితి, బక్రీద్‌లును శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ నాయుడు, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, మహేశ్వర్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రావణ మాస ఉత్సవాలు



పత్రికి పూజలు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు):గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి గ్రామంలో గల భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయంలో శ్రావణ మాస లక్షబిల్వార్చన ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. నెల రోజుల పాటు స్వామివారి సన్నిధిలో పత్రితో అభిషేకం చేశారు. స్వామివారి సన్నిధిలోని అభిషేకం చేసిన లక్షపత్రిని నిమజ్జనం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాలయ కమిటీ చైర్మన్ ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ కృష్ణప్రసాద్‌ల ఆధ్వర్యంలో లక్షపత్రికి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్థానికంగా ఉన్న వీరన్నచెరువులో లక్షపత్రిని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు జగన్మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, సందీప్, యాదగిరి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కానుకుంటలో..

గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో శ్రావణ మాస ముగింపు సందర్భంగా మంగళవారం శివపార్వతుల విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. గ్రామంలోని వైశ్య సంఘం బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని గత 70ఏళ్ల నుంచి నిర్వహిస్తున్నారని అర్చకులు రామశర్మ తెలిపారు. నాయకులు శంకర్‌గుప్తా, ప్రసాద్, కమ్మరి వెంకటేశ్ పాల్గొన్నారు.

ఏటీఎం చోరీకి విఫలయత్నం

జిన్నారం(పటాన్‌చెరు):జిన్నారం మండలంలోని బొల్లారం గ్రామంలోగల యాక్సిస్ బ్యాంకుకు సంబంధించిన ఏటీఎంను చోరీ చేసేందుకు గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం తెల్లవారుజామున యత్నించారు. ఏటీఎం మిషనను రాయితో పగల కొట్టేందుకు గుర్తుతెలియని వ్యక్తులు యత్నించినట్లు, సీసీ కెమెరాలకు సంబంధించిన వైర్లను కూడా వ్యక్తులు తొలగించినట్లు స్థానికులు చెప్పారు. ఈ విషయమై బొల్లారం ఎస్ఐ సాయిరాంను వివరాణ కోరగా, గుర్తుతెలియని వ్యక్తులు ఏటీఎంను చోరీ చేసేందుకు యత్నించిన విషయం వాస్తవమేనన్నారు. కాని ఎలాంటి చోరీ జరగలేదన్నారు. యాక్సిస్ బ్యాంకు అధికారుల నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదు మాత్రం అందలేదని తెలిపారు.

రోగులకు పండ్లు పంపిణీ



రామచంద్రాపురం(పటాన్‌చెరు):మాజీ కేంద్ర మంత్రి, సినీనటుడు చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా స్థానిక పారిశ్రామికవేత్త అరవరామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నటుడు చిరంజీవి రాజకీయంగా ప్రజలకు సేవలు అందించడంతో గత అనేక ఏళ్లుగా సామాజిక సేవలో కూడా ముందున్నారని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని యువత పది మందికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. ఆయన పుట్టిన రోజును ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. విష్ణుమూర్తి, అప్పారావు, నాగప్రసాద్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రోడ్డు నిర్మాణం కోసం పాదయాత్ర

పటాన్‌చెరు:కిష్టారెడ్డిపేట నుంచి బీరంగడకమాన్ వరకు 150ఫీట్ల రేడియల్ రోడ్డును నిర్మించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈనెల 23న బీజేపీ ఆధ్వర్యంలో పాదయాత్రను చేపట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్‌తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కిష్టారెడ్డిపేట నుంచి బీరంగూడకమాన్ వరకు ఉన్న రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేలా ప్రభుత్వం నిధులు కేటాయించాలని 23న ఉదయం 10గంటలకు బీరంగూడకమాన్ నుంచి కిష్టారెడ్డిపేట వరకు పాదయాత్ర చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఇంటర్వ్యూ



అంశం: గ్రామ సమస్యలు

మట్టయ్య
గ్రామ కార్యదర్శి, తెల్లాపూర్



ప్రశ్న : పారిశుద్ధ్యం అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జవాబు : గ్రామంలో ఎలాంటి పారిశుద్ధ్య సమస్య లేదు. కొద్ది రోజులుగా నాగుపల్లి పంచాయతీ కార్యదర్శిగా ఉన్నాను. అక్కడ స్వల్పంగా పారిశుద్ధ్య సమస్య ఉండేది. దానిని పూర్తి స్థాయిలో పరిష్కరించాం.

ప్రశ్న : ఇన్‌చార్జిగా ఉన్న గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ?

జవాబు : నిత్యం తెల్లాపూర్ సమస్యలను తెలుసుకుని వెంటనే నాగులపల్లి పంచాయతీలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటున్నాను. గ్రామంలో పర్యటిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాను.

ప్రశ్న : నాగులపల్లిలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జవాబు :నాగులపల్లిలో స్వల్పంగా తాగునీటి సమస్య ఉన్నే మాట వాస్తవమే. దాని పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. బోర్ల ద్వారా తాగునీటిని అందిస్తున్నాం. అవి సరిపోనప్పుడు ప్రైవేటు బోర్ల ద్వారా నీటిని అందిస్తున్నాం.

ప్రశ్న : తెల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వీకర్ సెక్షన్‌లో పలు చోట్ల రోడ్లు లేక విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: గ్రామ పంచాయతీ పరిధిలో మూడు వీకర్ సెక్షన్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తున్నాం. కాలనీల్లోని ప్రధాన రోడ్ల అభివృద్ధి పర్చాం. మిగిలి ఉన్న రోడ్లను కూడా త్వరలో అభివృద్ధి పర్చుతాం. అదే మాదిరిగా వీకర్ సెక్షన్ కాలనీల్లో ఇప్పటికే విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేశా.

-రామచంద్రాపురం(పటాన్‌చెరు)

హలో సాక్షి..
సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశిపేట:9705347294
సదాశిపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021





సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో వర్షం నీరు నిలవడంతో రాకపోకలకు రోగులు అవస్థలు పడుతున్నారు. అపరిశుభ్రత వాతావరణం ఏర్పడుతోంది. వైద్యాధికారులు స్పందించి వర్షపు నీరు నిలవకుండా గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకోవాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

నీటి బిల్లుల కోసం నిరీక్షణ

- రూ.8 లక్షలకు పైగా పెండింగ్
- రెండేళ్లు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో సర్పంచ్‌లు,రైతులు

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని సర్పంచ్‌లు, రైతుల నీటి సరఫరా బిల్లుల కోసం నిరీక్షిస్తున్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికి రాకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి ఎద్దడి తీర్చేందుకు అద్దెకు తీసుకొన్న బోర్లు,ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించిన బిల్లుల చెల్లింపులు రెండేళ్లు గడుస్తున్నా నేటికి పెండింగ్ లోనే ఉన్నాయి. గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు సర్పంచ్‌లు తమ స్వంత డబ్బులతో పాటు ఇతర ప్రైవేట్ ఫైనాన్స్ నుండి తెచ్చిమరీ నీటి సమస్యను తీర్చారు.అయితే బిల్లులు విడుదల కాకపోవడంతో ఎదురు చూపులు ఇంకెన్నాళ్లు అని సర్పంచ్‌లు, బోర్లను లీజుకు ఇచ్చిన రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి బిల్లుల జాప్యంతో సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.2015–16 వేసవిలో గ్రామాల్లో నెలకొన్న తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఏర్పడింది. భూగర్భజలాలు అందుగంటి పోవడంతో సర్పంచ్‌లు తమ గ్రామాల్లో మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడమే కాకుండా రైతుల నుండి అందుబాటులో ఉన్న ప్రైవేట్ బోర్లను సైతం అద్దెకు తీసుకున్నారు. ఏదోక విధంగా గ్రామాల్లో వేసవిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీటిని అయితే సరఫరా చేశారు. కానీ రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా నేటికి బిల్లులు అందకపోవడంతో సొంత డబ్బులు చెల్లించిన సర్పంచ్‌లు ఇప్పుడు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.



ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న ప్రజలు(ఫైల్)

సీసీ రోడ్లలోనూ ఇదే పరిస్థితి

2016–17కు సంబంధించి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా ప్రభుత్వం గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లను మంజూరు చేసింది. మార్చి 31 లోపు సీసీ రోడ్లు పూర్తవుతునే బిల్లులు విడుదల అవుతాయని అధికారులు చెప్పడంతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కొన్ని చిన్న గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు అప్పులు తెచ్చి మరీ గ్రామంలో సీసీ రోడ్లను వేశారు. రోడ్లు వేసి ఐదు నెలల కావస్తున్నా ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి స్థాయి బిల్లులను విడుదల చేయలేదు.అప్పు తెచ్చిన డబ్బులకు వడ్డీ కూడా కట్టలేక ఇబ్బందులు పడుతున్నామనీ ప్రభుత్వం పెండింగ్ లో గల బిల్లులను వెంటనే మం జూరు చేయాలని పలు గ్రామాల సర్పంచ్‌లు కోరుతున్నారు.

మండల సమావేశంలో సర్పంచ్‌ల గగ్గోలు

శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశాలలోనూ గ్రామ సర్పంచ్‌లు పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఆందోళన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించకుంటే గ్రామాల్లో అభివృద్ధి ఏవిధంగా జరుగుతుందని సర్పంచ్‌లు ప్రశ్నిస్తున్నారు. తమ పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే తాగునీటి,సీసీ రోడ్ల బిల్లులను చెల్లించాలని వారు అధికారులను కోరుతున్నారు.

బిల్లులు విడుదల చేయాలి



2015–16 వేసవిలో గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు గ్రామంలో ట్యాంకర్ ద్వారా మంచినీటిని అందించా.రెండేళ్ళు గడుస్తున్నా బిల్లులు ఇప్పటివరకు లక్షా 15 వేలకు కేవలం 30 వేలు మాత్రమే వచ్చాయనీ అప్పు తెచ్చి మరీ గ్రామస్థుల దాహార్తిని తీర్చేందుకు ట్యాంకర్‌ను ఏర్పాటు చేశా.వడ్డీ కూడా కట్టలేక పోతున్నాం.బిల్లులను వెంటనే మంజూరు చేయాలి.

–రుక్మొద్దీన్,సర్పంచ్, కొండాపూర్

త్వరలోనే విడుదల



2015–16కు సంబంధించిన నీటి సరఫరా,వ్యవసాయ బోరుల నుండి అద్దెకు తీసుకున్న బిల్లులు మండంలో రూ 8 లక్షల 30 వేలు పెండింగ్‌లో వున్న మాట వాస్తవమే.సమస్య కేవలం మన మండలంది కాదనీ రాష్ట్రం అంతటా పెండింగ్‌లో వున్నాయనీ త్వరలో మంజూరు అవుతాయి.

–స్వప్న,ఎంపీడీఓ

పంట వదులుకొని నీరు అందించా

బోరు క్రింద పంట సాగు చేయడాన్ని వదులుకొని మరీ గ్రామ ప్రజల కోసం వ్యవసాయబోరును రెండు నెలల పాటు అద్దెకకు ఇచ్చా,అద్దెకు తీసుకునే సమయంలో బిల్లులు నెల లోపు అందిస్తామనీ చెప్తే సరే అన్నా. రెండు సంవత్సరాలు పూర్తి అయినా బిల్లులు ఇప్పటివరకు రాలే.ఎప్పుడు సర్పంచ్‌ను అడిగినా వస్తాయనీ చెప్తున్నాడు.వ్యవసాయంలో పెట్టుబడికి ఇబ్బందిగా వుంది.త్వరగా బిల్లులు ఇవ్వాలే.

–అబ్దుల్‌ఖాదర్

న్యూస్ బాక్స్

మామిడిపల్లిని సందర్శించిన ట్రైనీ కలెక్టర్



సంగారెడ్డి రూరల్ :కంది మండలం మామిడిపల్లి గ్రామాన్ని ట్రైనీ ఐఏఎస్ జితేష్ వి పాటిల్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణమధు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో పాల్గొని సభ తీరును పరిశీలించారు. అనంతరం గ్రామంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు , పారిశుద్ధ్య నిర్వహణ, మరుగుదొడ్ల నిర్మాణాలు, అమ్మకు అక్షరమాల కార్యక్రమం అమలు అవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వార్డు సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు సన్మానం



సంగారెడ్డి జోన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఎం సత్యనారాయణ, సీనియర్ ఫొటోగ్రాఫర్ హర్ష శివకుమార్లను సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురికి రాష్ట్రస్థాయి అవార్డులు రావడం సంతోషకరమన్నారు.నిత్యం సవాళ్లతో కూడుకున్న వృత్తిలో రాణించడం మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు ప్రభాకర్, సురేందర్‌గౌడ్, శివకుమార్, అప్పా, ఖాసిం, సంతోష్, శ్రీనివాస్, మహేష్, నాగన్న, అజయ్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని తొగర్‌పల్లి పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం ఎంపీపీ విఠల్ యూనిఫారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. సర్పంచ్ ఉమ్మనోల్ల మంజులప్రభాకర్, విద్యాకమిటీ చైర్మన్ మాధవి, ఇన్‌చార్జి విద్యాధికారి భీంసింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతి కమిటీ సమావేశం

కొండాపూర్(సంగారెడ్డి): వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలనీ సీఐ రఘు అన్నారు.మండల కేంద్రమైన కొండాపూర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ బక్రీద్,వినాయక నిమజ్జనాలు ఒకే సమయాల్లో రావడంతో ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలన్నారు.వినాయకులను ప్రతిష్ఠించే వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీపీ విఠల్, ఎస్ఐ బాలాస్వామి, సర్పంచ్‌లు నర్సిములు,రుక్మోద్దిన్,యువజన సంఘాల నాయకులు,వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లపై గ్రామసభలు

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని మల్కాపూర్, మారేపల్లి గ్రామాల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల దరఖాస్తుల కోసం మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీశైలం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు.

లోకల్ వాయిస్

నిధులు మంజూరు చేయాలి



సంగారెడ్డి రూరల్:ఇర్గిపల్లి నుండి నాగాపూర్ వరకు నల్ల కాలవపై ఉన్న పొలంబాటను మెటల్‌రోడ్డు చేసేందుకు ప్రభుత్వం నిదులు మంజూరు చేయాలి. సీడీసీ నిదులు మంజూరు చేస్తే మెటల్‌రోడ్డు ఏర్పాటు చేయొచ్చు, రోడ్డు ఏర్పడితే రైతులకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉంటుంది.

– రాములు, సర్పంచ్, ఇర్గిపలి



వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
గౌతమ్‌నంద:
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
లై: సితార
జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15,
6.15, 9.15
నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి



కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు

పట్టణంలోని ఎడ్లబజార్ బసవేశ్వర మందిరం వద్ద గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేయాలి.
- సదాశివపేట(సంగారెడ్డి)

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

సంగారెడ్డిక్రైం: రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు.మంగళవారం సంగారెడ్డిలోని ఆర్టీసీ డిపో ఆవరణలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వాల పాలనలో ఆర్టీసీని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.కేసీఆర్ సర్కార్‌లో ఎన్నడు లేని విధంగా కార్మికుల సంక్షేమం కోసం44 శాతం ఫిట్‌మెంట్ పెంచారన్నారు. రాష్ట్రర వ్యాప్తంగా కార్మికుల సంక్షేమం కోసం టీఎమ్‌యూ గౌరవ అధ్యక్షుడు మంత్రి హరీశ్‌రావు ఎంతో కృషి చేస్తున్నారనీ గుర్తు చేశారు.సంగారెడ్డి ఆర్టీసీ డిపో ఆవరణలో కార్మికుల కోసం విశ్రాంతి భవన నిర్మాణానికి ఏసీడీపీ నిధుల నుంచి రూ 10 లక్షలు మంజూరు చేస్తాననీ హామీ ఇచ్చారు. టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మురళీయాదవ్ , టీఎమ్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామరెడ్డి, కార్యదర్శి థామస్‌రెడ్డి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

వృక్షాలతోనే మనుగడ: డీఎస్పీ

సంగారెడి క్రైం: వృక్షాలతోనే మానవుని మనుగడ ఆధారపడి ఉందని సంగారెడ్డి డీఎస్పీ తిరుపతన్న అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని సీఎస్ఐ చర్చి బృందం ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా 340 మొక్కలను నాటారు. డీఎస్పీ మొక్కలు నాటి నీరు పోశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని, దాని వలన పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామన్నారు.

డీజేలకు అనుమతి లేదు

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, పండగల సమయంలో డీజేలకు అనుమతి లేదన్నారు. ఇతరులను కించపరిచే విధంగా ప్రవర్తించకూడదని, ఎవరికీ ఇబ్బంది కలిగించకుండా ఉత్సవాలు, ఊరేగింపులను జరుపుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు విధిగా దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తులను డీఎస్పీ కార్యాలయంలో పూర్తి సమాచారంతో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న డీఎస్పీ తిరుపతన్న

రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి



సదాశివపేట: రెడ్డి కార్పొరేషన్‌కు రూ. వెయ్యి కోట్లు కేటా యించాలని రెడ్డి పరివార్ మండల ప్రధాన కార్యదర్శి పాండురంగా రెడ్డి పేర్కొన్నారు, రెడ్డిపరివార్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని శ్రీ బసవ సేవాసదన్ కల్యాణ మండపంలో శ్రీ రాజ బహద్దుర్ కొత్వాల్ వెంకటరామరెడ్డి జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, నాయకులు గోపాల్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, రెడ్డి బంధువులు పాల్గొన్నారు,

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

సదాశివపేట: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న ప్రభుత్వ ఉద్యోగులందరు తప్పని సరిగా ఖిలాఫత్ దివాస్ పాటించి సామూహిక సెలవులు పెట్టాలని టీఎస్‌సీపీఎస్ఈఏ మండల అధ్యక్షుడు శివశంకర్ పిలుపునిచ్చారు, మంగళవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు ఖిలాఫత్ దివాస్ సామూహిక సెలవు వాల్‌పోస్టర్‌ను సంఘ నాయకులు ఆవిష్కరించారు.

న్యూస్ బాక్స్

పిల్లలకు టీకాలు తప్పనిసరి

కొండాపూర్(సంగారెడ్డి):ప్రాణాంతకమైన మీజిల్స్, రూబెల్లా వంటి వ్యాదులనుంచి పిల్లలను రక్షించుకునేందుకు ఒకే వ్యాక్సిన్ వేయడం జరుగుతుంది.కోనాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు రామక్రిష్ణారెడ్డి అన్నారు.మండల పరిదిలో గల కోనాపూర్ గ్రామంలో మంగళవారం పాఠశాలలో మీజిల్స్,రూబెల్లా వ్యాదులకు విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యాయులు మాట్లాడుతూ 9 నెలల నుండి 15 సంవత్సరాలు గల పిల్లలందరికీ మీజిల్స్,రూబెల్లా టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. వైద్య సిబ్బంది లక్ష్మీ,ఆశా వర్కర్ అమృత, ఉపాద్యాయులు స్వరూప,చిన్నాదేవి,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

సంగారెడ్డి రూరల్:కంది మండల పరిధిలోని ఇంద్రకరణ్‌లో డ్వాక్రా భవన నిర్మాణానికి రూపాయాలు పది లక్షలు మంజూరు చేసిన మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే ప్రభాకర్‌కు జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ నారాయణ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. గత నెల హరితహారంలో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చిన మంత్రి హరీశ్‌రావు డ్వాక్రా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

క్రీడాకారుల ఎంపిక

సదాశివపేట: చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను కనబర్చి పతకాలు సాధించాలని ఎంఈఓ అంజయ్య క్రీడాకారులకు సూచించారు, మంగళవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల అవరణలో స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌లో మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. మండలం నుంచి 45 మంది ఖబడ్డీ 15మంది, ఖోఖో 15మంది, వాలీబాల్‌లో 15 మంది గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు, క్రీడాపోటీలకు 10 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు,

టీకాలపై అవగాహన కల్పించాలి



సంగారెడ్డి రూరల్:ప్రాణాంతకమైన మీజిల్స్ (తట్టు), రూబెల్లా వ్యాధుల నిర్మూలనలో అందరు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని ఆరోగ్యశాఖ హెచ్ఈఓ లక్ష్మినారాయణ , సర్పంచ్ వనజా జనార్ధన్ తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలకు ఈ వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ఎంఆర్ టీకాలను వేయించాలన్నారు. అందుకు అనుగుణంగా పిల్లల తల్లిదండ్రులకు ఎంఆర్ టీకాల ప్రయోజనాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాల్టీకి మట్టి ప్రతిమలు అందజేత

సంగారెడ్డి టౌన్:హైదరాబాద్ మహానగర అబివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) మున్సిపాలిటీకి రెండు వేల మహాగణపతి మట్టి విగ్రహాలను మున్సిపాల్ అధికారులకు అందజేశారు. మున్సిపల్ మేనేజర్ దేవేందర్ రాజు మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించిన అనంతరం నిమజ్జనం చేస్తే పర్యావరణానికి ఎలాంటి హాని కలగదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ , కమిషనర్ చేతులమీదుగా గురువారం ప్రజలకు విగ్రహాలను అందజేస్తామన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

సదాశివపేట: గణేష్ నవరాత్రులు, బక్రీద్ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని సంగారెడ్డి డీఎస్పీ తిరుపన్న సూచించారు. శాంతియుత వాతావరణలో పండుగలు గణేష్‌ఉత్సవాలు జరుపుకోవాలన్నారు, మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ ఇస్వాక్‌ఆబ్‌ఖాన్, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ. రాజు, కౌన్సిలర్లున్నారు.

ఇంటర్వ్యూ

అంశం: పంచాయతీరాజ్



దామోదర్
పీఆర్ ఈఈ

ప్రశ్న :పంచాయితీ రాజ్ పరిధిలో ఏఏ పనులు చేపడుతున్నారు?
జవాబు: ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పథకాల్లో పంచాయితీ రాజ్ కీలకంగా వ్యవహరిస్తోంది. గ్రామాభివృద్ధిలో భాగంగా పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ, కమ్యూనిటీ హాల్స్, మురుగు కాలవలు, సీసీరోడ్లు, పంచాయితీ రోడ్లు ఇతరాత్ర పనులు చేపడతాం
ప్రశ్న : మీ పరిధిలో ఇటీవలే మంజూరైన పంచాయతీ భవనాల పరిస్థితి ఏమిటి?
జవాబు: శిథిలావస్థలో, అవసరమైన చోట్ల పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. ఒక్కో భవనానికి రూ.13 లక్షలు కేటాయించాం. కొన్నిచోట్ల శంకుస్థాపనలు చేశారు. గ్రామీణ ఉపాధి హామీ ద్వారా మంజూరైన నిధులతో పంచాయతీ భవనాలు నిర్మించాం.
ప్రశ్న:జెడ్పీభవనం నత్తనడకన ఎందుకు కొనసాగుతోం ది?
జవాబు: రూ, 5కోట్లతో జెడ్పీ భవన నిర్మాణం కొనసాగుతున్న మాట వాస్తవం.మార్చిలో సదరు కాంట్రాక్టర్‌కు అగ్రిమెంటు అయింది. గడువు ఏడాదిన్నర ఉంటుంది. నాణ్యతతో కూడిన పనులు చేయిస్తున్నాం. క్వాలిటీ సెల్ తమ శాఖ అధికార్లతో ఎప్పటికప్పుడు తనిఖీలు చేయిస్తున్నాం
-సంగారెడ్డి అర్బన్